నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 22 నవంబర్ 2023 : పేజీలు 13

## బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలి

### -విద్యాశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి



**కడప బ్యూరో,మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలందరిని వంద శాతం పాఠశాలల్లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పతక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం కడప కలెక్టరేట్లోని సభా భవనంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయ వార్డు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వంద శాతం జి ఈ ఆర్ (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) సాధనకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు వాలంటీర్స్ సహాయంతో పాఠశాల వయసున్న పిల్లలందరినీ పాఠశాలల్లో వంద శాతం నమోదు చేయించాలని ఆదేశించారు. 1-12 తరగతుల (18 సం.)వయసున్న పిల్లలు ఖచ్చితంగా పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, పిల్లల అభివృద్ధి కోసం వారికి అందాల్సిన సంక్షేమ ఫలితాల కోసం 100% నమోదు కావాలన్నారు. ఉజ్జాయింపు లెక్కలు పనికిరావని, పక్కా సర్వే తో సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు మరియు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచి అనిల్ అదేవిధంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

## మత్సకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి సందేశాన్నదించారు.అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మత్స్యశాఖ ఏడి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపదను పెంచడానికి, మత్స్యకారులకు మత్స్య వ్యాపారాలు సజావుగా చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య కారవృత్తి పైనే ఆధారపడి మత్స్య వ్యాపారాలు చేసే వారికి ప్రభుత్వం అనేక రకాలుగా ఉపకరణాలను అందిస్తుందన్నారు. ఫిష్ ఆంధ్ర పేరుతో లైవ్ ఫిష్ ను వినియోగదారులకు సరసమైన ధరలకు అందించడంద్వారా ఇటు వినియోగ దారునికి, అటు మత్స్యకారునికి లబ్ది జరుగుతోందన్నారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాది, భద్రతకు భరోసా నిస్తూ మత్స్య రంగంలో ఎదుర్కొటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద 60% సబ్సిడీతో 10 లక్షల రూపాయలతో డైలీ రెగ్యులర్ యూనిట్ షాపు నిర్వహించుకునేందుకు 6 లక్షల రూపాయల చెక్కును రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేటకు చెందిన మునమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి రెడ్డయ్య, ఎఫ్‌డివోలు మోహనకృష్ణ, సుబ్బనరసయ్య, విఎఫ్ఏలు, మత్స్య సహకార సంఘం సభ్యులు, పిఎంఎంఎస్‌వై లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ జాబితాను పక్కాగా నిర్వహించాలి

### -ఈ.ఆర్.వో లను ఆదేశించిన
### -కలెక్టర్ వి.విజయరామ రాజు..



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**జిల్లాలో ఓటర్ల సవరణ జాబితా తయారీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఓటర్ల సవరణ జాబితా 2024 పై జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ అధికారులతో, మండల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డుప్లికేట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 ల పెండిన్సిలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు వచ్చి 30 రోజులు దాటిన అప్లికేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే బిఎల్ఓ లతో మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఈఆర్వోలకు సూచించారు. అలాగే ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులను సూక్ష్మ దృష్టితో పరిశీలించి ఓటర్ల సవరణ జాబితాను రూపొందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి,రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల వంటి అంశాలపై తీసుకోవలసిన చర్యలపై ఎన్నికల నిర్వహణ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారి జాబితాను తయారీకి ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తిస్తే రాబోవు ఎన్నికలను సమర్థవంతంగా ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు మధుసూధన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఇతర నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ అధికారులు, డిప్యూటీ తాహసిల్దారులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరిడెంట్ జ్ఞానేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర ఘరానా దొంగల ముఠా అరెస్ట్

- లంకె బిందెలో బంగారం దొరికిందంటారు..
- బంగారు పూసలిచ్చి అమాయకులకు ఎరవేస్తారు..
- బేరం కుదిరిన వెంటనే రంగంలోకి మరో గ్యాంగ్ ను దించి పోలీసులమని బెదిరిస్తాను
- అడ్వాన్స్ డబ్బుతో నకిలీ బంగారు పూసలిచ్చి పరారౌతారు..
- స్టింగ్ ఆపరేషన్లో అంతర్రాష్ట్ర బంగారు పూసల దొంగల ముఠాను పట్టుకున్న 1టౌన్ సీఐ బృందం..
- ఘరానా దొంగల్ని పట్టుకున్న పోలీసులకు రివార్డులు..
- దొంగల ముఠా అరెస్టు వివరాలను వెల్లడించిన డిఎస్పీ కేశప్ప, సీఐ మహబూబ్ బాషా...

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**అంతర్ రాష్ట్ర ఘరాన దొంగల ముఠాను మదనపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి కేశప్ప, వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా మంగళవారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయలపాడు సమీపంలోని అక్కిబిక్కి కాలనీకి చెందిన కొందరు, చిత్తూరు జిల్లా బోయకొండ సమీపంలోని షికారి పాలెం కు చెందిన మరికొందరు, కడప జిల్లా వీరబల్లి సమీపంలో ఉంటున్న ఇంకొందరు ముఠాలుగా ఏర్పడి, విజయవాడ, విశాఖపట్నం, తెలంగాణలోని హైదరాబాద్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ధనవంతులుగా ఉన్న కొందరి అమాయకులను ఎంచుకుని మాటలు



కలుపుతారు అన్నారు. తన భూమిలో దుక్కి దున్ను తుంటే లంకె బిందెలో బంగారం దొరికిందని బయట అమ్మడానికి సమస్యలు ఉన్నాయని ఇంటి వద్దకు వస్తే లంకె బిందెలో ఉన్న బంగారు పూసలు చూపిస్తామని నమ్మ బలికి ఎర వేస్తారన్నారు. ఊబిలోకి తింపిన తరువాత పథకం ప్రకారం రెండు మూడు ముఠాలు కలిసి, బేరం కుదిరిన వెంటనే అడ్వాన్సు లక్షల్లో తీసుకుంటారన్నారు. అన్ని సక్కబెట్టుకున్నాక ఒక రహస్య ప్రదేశానికి రప్పించి నకిలీ పూసలు బంగారు పూతలగా చూపుతూ డబ్బుతీసుకుని వాటిని కూడా ఇవ్వకుం డా మరో గ్యాంగ్‌ను దించి పోలీసులు వస్తున్నారని బెదిరించి పరారవుతారని తెలిపారు. ఇలా మోసపోయిన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన పల్లె రాజు ఇచ్చిన ఫిర్యాదుపై మదనపల్లి వన్ టౌన్ సీఐ మహబూబ్ బాష తన క్రైంసిబ్బంది శంకర, చక్రి, వెంకటేష్, జయినుద్దీన్, ప్రసాద్, చంద్ర, రాజులతో కలసి సీఐ

మిగతా 2లో

## దివ్యాంగ పిల్లలకు డిజిటల్ విద్య

### -జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్:** ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత నిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష సమ్మిళిత విద్య తరపున... దృష్టి, వినికిడి, ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లలకు మరియు వారికి బోధించే ఉన్నత పాఠశాల ప్రత్యేక సహాయకులకు మరియు ప్రతి మండలంలో ఉన్న భవిత కేంద్రాల సమగ్ర విద్య వనరుల వ్యక్తులుకు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ దృష్టి, వినికిడి, ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లలు, స్పెషల్ స్కూల్ అసిస్టెంట్స్ మరియు ఐఈఆర్పి లకు ట్యాబులు పంపిణీ చాలా శుభపరిణామం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా దివ్యాంగ పిల్లలకు డిజిటల్ పరీక్షా విధానము మన రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినదన్నారు. డిజిటల్ విద్యను అందించడంలో మరియు వారి విద్యా లక్ష్యాలను సంపూర్ణంగా పొందటానికి ట్యాబులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దివ్యాంగులు, సాధారణ విద్యార్థులతో సమానంగా తమ అభ్యసన స్థాయిని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో, భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు మరియు ఐఈఆర్పిలకు ఎంతో విలువైన, ఉపయోగకరమైన ట్యాబులను ఇవ్వటం వల్ల విద్యార్థులను డిజిటల్ విద్యకు దగ్గర చేసే అవకాశాలు చాలామెండుగా

మిగతా 2లో

# హక్కులను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## -టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఉన్న హక్కులను హరిస్తుందని జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.మంగళవారం మన్నూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ రూ.370 కోట్లు చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్న అరోపణకు సిఐడి ఎలాంటి సాక్ష్యాలు చూపించలేకపోయిందన్నారు. కోర్టుకు ప్రాథమిక ఆధారాలు చూపియ్యలేని ప్రభుత్వం, సీఐడీ అధికారులు మరోసారి చంద్రబాబు నాయుడు పై కక్ష్య పూరితంగా హింసిస్తున్నారని ప్రజలకు అర్థమైందన్నారు.శరత్ అండ్ అసోసియేట్స్ సమర్పించిన ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టుపై సిఐడి విపరీతంగా ఆధార పడింది కానీ ఆ నివేదికే సవాలక్ష షరతులతో వచ్చిందని వాటిపై ఆధారపడి ఒక నిర్ణయానికి రాలేమని కోర్టు పేర్కొందన్నారు. ఒప్పందాల్లో తేడాలు ఉంటే దానికి సిఎం ఎలా బాధ్యులు అవుతారని కోర్టు స్పష్టం చేసిందన్నారు. లావాదేవీలు ఎందుకు జరిగాయి అనేది నిర్ధారించడం సాధ్యం కాదని సిఐడి స్వయంగా అంగీకరించిన విషయాన్ని కోర్టు రికార్డు చేసిందన్నారు.చంద్రబాబు నాయుడు హక్కులను అకరణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హరించారని దానికి సీఐడీ చీఫ్ సంజయ్ వంత పడారన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజూరు అహమ్మద్,ఖాజా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా నేతలు స్థాయి మరిచి మాట్లాడితే ఊరుకోం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు వైసీపీ నేత మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి మరియు పలువురు వైసీపీ నేతలు కలిసి పెట్టిన ప్రెస్ మీట్ కు మంగళవారం నాడు రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మిరియాల నాగజ్యోతి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మందా శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేవూరి నరసింహ, తెలుగు మహిళ చెన్నయ్యగారిపల్లి నివాసి కాల్వ సంధ్య, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జడ శివకుమార్ గార్లు ఘాటుగా కౌంటర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.లిలిఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం, నందలూరు మండల పార్టీ అధ్యక్షుడు జంగంశెట్టి వెంకటసుబ్బయ్య, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, బీసీ సెల్ సీనియర్ నాయకులు ఇడిమడకల కుమార్, ఎస్సీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జ్యోతి శివకుమార్, ఐటిడిపి అసెంబ్లీ అధ్యక్షుడు మోదుగుల హరిప్రసాద్, 17వ వార్డు అధ్యక్షుడు సిద్ధవటం చంద్రశేఖర్, బూత్ కన్వీనర్ నన్నూరి రాజా, ఆకుల చంద్రశేఖర్, మల్లెం తిరుపాల్, నాజర్, అనుగోలు విజయకుమార్, నువ్వుల రమణయ్య, సింగనమల నాగార్జున, బూత్ కన్వీనర్ మల్లెం నరేష్, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నవరత్నాలు : మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలుఅందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమని మండల గృహసారధుల, సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు సంఘన హరినాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఏమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డిలు అన్నారు, మండల పరిధిలోని చల్లబసాయ పల్లె గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామం లో జెండాను ఆవిష్కరించారు, ఈకార్యక్రమంలో సర్పంచ్ సంఘన చంద్రావతమ్మ, పిఓపిఆర్డి శివ ప్రసాద్, ఏవో నాగేంద్రబాబు గృహ సారధులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, వైకాపాలది దుష్టపాలన

### - ఎన్నికల్లో దుష్టచతుష్టయ పార్టీలను ఓడించండి



**వేంపల్లె మేజర్ న్యూస్:**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం దుష్టపాలన చేస్తున్నాయని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారం వేంపల్లె విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలన్నారు. వీటిలో ఏ పార్టీకి ఓటేసిన బిజెపికి వేసినట్లే అన్నారు. బి అంటే బాబు, జై అంటే జగన్, పి అంటే పవన్ గా ప్రాంతీయ పార్టీలు దిగజారాయన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహెూదా, రాయలసీమ..ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు, విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని మోడీ ప్రభుత్వం అమలు చేయక రాష్ట్రాన్ని బిజెపి తీవ్ర ద్రోహం చేసిందన్నారు. అలాగే కృష్ణా జలాల పున పంపిణీకి గెజెట్ నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమన్నారు. బిజెపి ప్రాపకం కోసం ప్రాంతీయ పార్టీలు ప్రాకులాడడం శోచనీయమన్నారు. జగన్ రెడ్డి భజన్ రెడ్డిగా, చంద్రబాబు నాయుడు చెక్కభజన నాయుడుగా, పవన్ కళ్యాణ్ భజన్ కళ్యాణ్ గా మారడం దురదృష్టకరమన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మద్య, జూద, డ్రగ్స్, గంజాయి, బూతుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిందని మండిపడ్డారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియా స్వైర విహారం చేస్తున్నాయని ఆందోళన చెందారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దుష్టచతుష్టయ పార్టీలు బిజెపి, వైకాపా, టీడీపీ, జనసేన లను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 సూత్రాల పథకం అమలు చేస్తుందన్నారు.

# అంతర్ రాష్ట్ర ఘరానా దొంగల ముఠా అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**స్టింగ్ ఆపరేషన్లో అంతర్రాష్ట్ర బంగారు పూసల ఘరానా దొంగల ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన దొంగలలో కడప జిల్లా వీరబల్లి మండలం, తాటికుంటపల్లి షికారి పాలెం కు చెందిన విజయ్ కుమార్ కొడుకు రానా రాజానాయక్ అలియాస్ రాజధాని (32), కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ జిల్లా, చేలూరు కు చెందిన మనీ కుమారుడు శివకృష్ణ (20), చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం, షికారి పాలెం కు చెందిన బుజ్జి కుమారుడు అర్జున్ (21), ఈడిగ పల్లి షికారి పాలెం కు చెందిన పాస్యమని కొడుకు శివమణి (21), కర్ణాటక రాయల్పాడు అక్కిబిక్కి కాలనీకి చెందిన లక్ష్మీపతి కొడుకు శంకర (39), వాయల్పాడు మండలం నగిరిమడుగు షికారుపాలెం కు చెందిన టీచర్ కొడుకు సత్యం (35), వీళ్ళందరికీ బాసుగా వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం కు చెందిన రానా రాజా నాయక్ అలియాస్ రాజధాని లను పథకం ప్రకారం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం వారి వద్ద మూడు కిలోల నకిలీ బంగారు పూసలు, 9 మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులను స్టేషన్కు తరలించి విచారణ అనంతరం వీరంతా అంతర్రాష్ట్ర ఘరానా దొంగల ముఠా గా గుర్తించడం జరిగిందన్నారు. వీరితో పాటు మరికొందరు బంగారమని నమ్మించి నకిలీ పూసలు ఇచ్చి మోసాలకు పాల్పడిన 20కి పైగా కేసుల్లో నిందితులని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో పట్టుబడి అరెస్టు అయ్యారని పేర్కొన్నారు. వీరందరి పైన పిడి యాక్టు నమోదు చేసి, నేరాల నియంత్రణకు కృషి చేస్తామని చెప్పారు.

**ఘరానా దొంగల్ని పట్టుకున్న పోలీసులకు రివార్డులు**

లంకె బిందెల్లో బంగారం దొరికిందని అమాయకులను ఏమార్చి లక్షలు దోచేస్తున్న అంతర్రాష్ట్ర ఘరానా దొంగల ముఠాను అరెస్టు చేయడానికి స్టింగ్ ఆపరేషన్ లో ప్రధాన భూమిక పాటించిన మదనపల్లి ఒకటవ పట్టణ క్రైమ్ పోలీస్ బృందాన్ని డీఎస్పీ కేశప్ప, సీఐ మహబూబ్ బాషా అభినందించారు. అనంతరం ప్రతిభ పోలీసులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా క్యాష్ రిపోర్టులను అందజేయను ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ కేసులో దొంగలను పట్టుకోవడానికి పావులుగా మదనపల్లి మండలం వేంపల్లికి చెందిన భాను ప్రకాష్ మనీలను వాడుకున్నామని చెప్పారు. పోలీసులకు సహకరించిన మనీ భాను ప్రకాసులను డిఎస్పి సీఐలు అభినందించారు.

# జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని స్థానిక సీమాంక ప్రభుత్వ ఆసుపత్రి నందు జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం తాలూకా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ హిమబిందు డాక్టర్ రామలక్ష్మి డాక్టర్ సుబ్బారెడ్డి టిబి సూపర్వైజర్ నరసింహ ప్రసాద్ ఎస్ టి ఎస్ భారతి బ్రహ్మారెడ్డి భవ్య ఎన్జీవో చంద్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి భారతదేశం లో అతివేగం గా వ్యాపించే భయంకరమైన అంటువ్యాధి. ఈ వ్యాధి ని తొందరగా గుర్తించి చికిత్స ప్రారంభించకపోతే మరణాల రేటు ఎక్కువ గా ఉంటుంది. అందుకనే కేంద్ర ప్రభుత్వం 2025సంవత్సరం నాటికి క్షయ వ్యాధిని భారత దేశం నుండి పూర్తిగా నిర్మూలించాలని నిర్ణయం తీసుకుంది. దానిలో భాగంగా క్షయవ్యాధిని తొందరగా గుర్తించడం, చికిత్స ప్రారంభించడం, ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించడం. ఇంట్లో ఉన్న అందరికీ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త గా టీబీ ప్రెవేంటివ్ తెరోపీ ప్రారంభించడం, క్షయవ్యాధి గ్రస్తుని ఇంటి చుట్టుపక్కల క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే 60 సం “పై బడిన వ్యక్తులు, షుగర్ వ్యాధి గ్రస్తులు, 18 కేజీల కంటే బరువు తక్కువ ఉన్న వ్యక్తులు, పొగ తాగే వ్యక్తులు,5సం”నుండి క్షయ వ్యాధి వచ్చి తగ్గిన వ్యక్తుల కు %దీజ+% టీకా వెయ్యడం వంటి ముందు జాగ్రత్త చర్యల ద్వారా టీబీ వ్యాధిని భారతదేశం నుండి నిర్మూలించవచ్చు.టీబీ వ్యాధి గ్రస్తులకు బలవర్ధకమైన ఆహారం అవసరం. అందులో భాగంగా పవర్గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ వారు బద్వేలు టీబీ యూనిట్ నందలి 153 మంది క్షయవ్యాధి పేషెంట్స్ కు 6 నెలల పాటు పౌష్టికాహారం అందిస్తుంది.టీబీ లక్షణాలు -రెండు వారాలకు మించి దగ్గు, దగ్గుతో పాటు గళ్ల పడడం, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రి పూట ఉన్నట్టుండి చమటలు పట్టడం.సమాజం లో క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించడం.6 నెలల పాటు ప్రత్యక్ష పర్యవేక్షణ చికిత్స విధానం లో మందులు ఇవ్వడం. ఈ మందులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అందుబాటులో ఉంటాయి. ప్రతి టీబీ పేషెంట్ ఖాతా లో నెలకు ?500/-పౌష్టికాహారం కోసం కేంద్ర ప్రభుత్వం 6 నెలల పాటు జమ చేస్తుంది. సమాజాన్ని టీబీ వ్యాధి నిర్ములన లో భాగస్వామ్యం చెయ్యడం. 2025 సం “నకు టీబీ ముక్త్ భారత్ దేశం గా చెయ్యడం భారతదేశం లోని ప్రతి ఒక్కరూ భాద్యత గా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ స్టాప్ సిబ్బంది తదుపరులు పాల్గొన్నారు

# మండల అభివృద్ధికి సహకరించండి

**కలికిరి మేజర్ న్యూస్ :** మండలంలో మరింత అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ని కోరారు.మంగళవారం వాయల్పాడులోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ మరియు మండల మైనార్టీ యువ నాయకుడు వేంపల్లి బావాజీ,కలికిరి మండల అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో మండలం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈ అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ కి ఓటేసి అధిక మెజార్టీతో ఎమ్మెల్యే చింతలను గెలిపించాలని కోరారు.



# దివ్యాంగ పిల్లలకు డిజిటల్ విద్య

**(మొదటి పేజీ తరువాయి)** ఉన్నాయని పేర్కొన్నారు. 2022 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో స్క్రబ్ లేకుండా ఆరు మంది పిల్లలు డిజిటల్ విధానంలో ఉత్తీర్ణులైనట్లు విద్యాశాఖ అధికారులు తెలియజేశారన్నారు. విభిన్న ప్రతిభావంతులు చక్కగా విద్యా ప్రమాణాలు పెంచుకుంటూ, ప్రభుత్వముచే ఏర్పాటుచేసిన అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీరామ్ పురుషోత్తం, సమగ్ర శిక్ష విద్యాశాఖ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళు లేని కబోదిలా మాట్లాడ వద్దు

### -రామచంద్ర యాదవ్ వ్యాఖ్యలపై మండి పడ్డ వైసీపీ నాయకులు

**పులివెందుల మేజర్ న్యూస్:**రాష్ట్ర అభివృద్ధి గురించి కడప అభివృద్ధి గురించి పులివెందుల అభివృద్ధి గురించి రామచంద్ర యాదవ్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం అని కళ్ళు తెరుచుకొని రాష్ట్ర మంతా తిరిగితే అభివృద్ధి సంక్షేమం ఎలా ఉందో తెలుస్తుంది అని వైసీపీ నాయకులు దాసరి చంద్రమౌళి విద్యార్థి విభాగపు నాయకులు జస్వంత్ రెడ్డి మహేంద్ర యోహన్ స్వర్ణకారులు సంఘం నాయకులు కిరణ్ మండి పడ్డారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధి గా అన్ని వర్గాల ప్రజల కు చిన్న పిల్లల కు సంపూర్ణ పోషణ గోరుముద్ద వంటి పథకాలతో పాటు పండు ముసలి వారికివృద్ధాప్య పెన్షన్ వరకు మానిఫెస్టో లో పేర్కొన్న నవరత్నాలు అన్నీ కూడా 98 శాతం నెరవేర్చిన ఘనత జగనన్న కే దక్కుతుంది ఎలాగూ పులివెందుల కు వచ్చావు గడప గడప కి వెళ్లి అడగ వలసింది అభివృద్ధి సంక్షేమం జరిగిందా అని మా పులివెందుల ప్రజలే చెప్పే వారు నీకు తగిన సమాధానం రౌడీయిజం గురించి మాట్లాడారు కదా రౌడీయిజం చేసే వాళ్ళు అయింటే నువ్వు పులివెందుల వరకు వచ్చి జగన్ మీద కంప్లైంట్ చేసి వెళ్లేవాడివా అది తెలుసుకో మా వైఎస్ కుటుంబం ప్రజాస్వామ్యం కు విలువ ఇచ్చే వారు కాబట్టే పులివెందుల వచ్చి మీ లాంటి వాళ్ళు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు అని పేర్కొన్నారు



## మహిళను అవమానించిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**రామాపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని హస నాపురం పంచాయతీ ఎరంగి వాండ్లపల్లి కు చెందిన వై విశ్వనాథరెడ్డి నరసింహారెడ్డిలు ఇంటి గేటు అంశంపై ఇద్దరు అన్నదమ్ములు ఘర్షణ పడ్డారనీ ఈ విషయంపై ఆ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి బాబాయ్ ఆంజనేయులు రెడ్డి పెద్దమనిషిగా విశ్వనాథరెడ్డి ఇంటికి వెళ్లి .గేట్ తొలగించు అని విశ్వనాథరెడ్డినీ ఆయన తల్లి రాములమ్మను అడిగారని వారు మధ్యలో మాట రవడంతో ఆంజనేయులురెడ్డి రాములమ్మను కొట్టి ఆమెను అవమానించినందుకు రామాపురం పోలీస్ స్టేషన్లో 26: 8: 2021న రాములమ్మ ఫిర్యాదు చేశారని ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును లక్కిరెడ్డిపల్లి ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి షేక్ పైజున్నిసా మంగళవారం కేసు విచారించగా ముద్దాయి రామంజలు రెడ్డి పైన నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష రు 4వేలు రూపాయలు జరిమానా విధించినట్లు రామాపురం ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## సుధాకర్ యాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజశేఖర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల తెలుగు యువత అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి. మంగళవారము హైదరాబాదులోని పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహంలో టిడిపి యువ నాయకులు రాజశేఖరరెడ్డి,యాదవ్ ను కలిసి కేక్ కట్ చేసి సుధాకర్ యాదవ్ కు కేకు తినిపించి ,శుభాకాంక్షలు తెలిపిన మండల యువత అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి.

## అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఆర్ఆర్ కళ్యాణ మండపంలో చిత్తూరు జిల్లాలో జరిగిన బీసీల ఐక్య కార్యాచరణ తో బీసీలంతా ఏకతాటిపై కొచ్చి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకోవాలని రౌండ్టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ పాల ఏకరి కన్వీనర్ మల్లూరి దేవి టిడిపి బీసీ సాధికార సమితి స్టేట్ కమిటీ సభ్యులు బంగారు నారాయణస్వామి నాయుడు కీరమంద శ్రీనివాసులు నాయుడు జిల్లా గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఎస్ ఐ వీర శంకర్ టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి పూతలపట్టు నియోజకవర్గ కమిటీ మెంబర్ మన్యం శివకుమార్ నాయుడు రమేష్ నాయుడు పాకాల మహిళా పాల ఏకరి అధ్యక్షులు నందీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

### -బి.టెక్ రవితో అడుగేద్దాం : మారెడ్డి జయభరత్ రెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, కంచిరెడ్డి, తొండూరు మండల టీడీపీ నాయకులు నారాల రవికుమార్ రెడ్డి, ఎలమకూరు జగన్ తొండూరు టీడీపీ నాయకులు,టీడీపి కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు ఖాతా తెరవాలని

**దువ్వూరు మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు ఖాతా తెరవాలని దువ్వూరు బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దువ్వూరు శాఖ వారు మంగళవారం మాచనపల్లె గ్రామం నందు గల ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం నందు మేనేజర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరుకూడా బ్యాంకు నందు ఖాతా కలిగి ఉండి బ్యాంకు అందిస్తున్న పలు సేవలు పొందగలరని చెప్పారు. మరియు చిన్ననాటి నుండే పొదుపు గురించిన ఆవశ్యకత తెలుసుకొని ఆచారించాలి అని విద్యార్థుల కి సూచించారు. సమావేశం నందు ఫీల్డ్ ఆఫీసర్ నాగాంజనేయ, సిబ్బంది ప్రతాప్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన పక్కాగా ఉండాలి... డిఎల్డివో లక్ష్మీపతి

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కుల గణన ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో కుల గణన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని డిఎల్డిఓ లక్ష్మీపతి అధికారులకు సూచించారు. మండలాల పరిధిలో కుల గణన-2023 నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిఎల్డివో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరిగే కులగణన కార్యక్రమాన్ని ఏలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చేయాలన్నారు. సర్వే నిర్వహణపై అవగాహన పెంచుకొని, వార్డు స్థాయిలో వాలంటీర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. వార్డు స్థాయిలో కుల గణన యాప్ లో నిర్దేశించిన మేరకు తప్పులు లేని వివరాలను నమోదు చేయాలన్నారు.

## విద్యాశాఖ కార్యాలయ పరిసరాలు పిచ్చి మొక్కలకు నిలయం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలం లోని ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలకు విద్యా వ్యవస్థ పై ఆజమయేషి చేసే కార్యాలయ ఆవరణం పిచ్చి మొక్కలకు నిలయంగా ఉండడం బాధాకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఉపాధ్యాయులు పిల్లలకు పరిశుభ్రత గురించి ఎంత గొప్పగా తెలియజేస్తారో వారి అనుబంధ కార్యాలయ ఆవరణం అపరిశుభ్రత నిలయంగా ఉండడం చర్చనీయంగా మారుతుంది ప్రతినిత్యం ప్రజలు ఉపాధ్యాయులు అనేకమంది ఆ కార్యాలయానికి వెళ్ళవలసి ఉంటుంది కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం విద్యాశాఖ పైన లేదా అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి విషయం వచ్చినప్పటికీ వాళ్లు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం విమర్శలకు తావిస్తుంది ఏది ఏమైనప్పటికీ తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తమ కార్యాలయాల ఆవరణములో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తారనిను సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనాలపై దూసుకెళ్లిన కారు

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డుపక్కలో పూల అంగళ్ళ వద్ద మంగళవారం ఉదయం కారు జోరుగా వచ్చి జనాలపై దూసుకెల్లడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అమృత వర్షిని, రాణమ్మ, అన్నపూర్ణ, అమరావతి అను నలుగురికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి వెంటనే అంబులెన్స్ లో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స ఈ ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో తిరుపతి రొయ్య ఆసుపత్రికులు తరలించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ షేక్ జినత్ షఫీ హుటాహుటిన క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రచారంలో ఉన్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూడా వచ్చి క్షతగాత్రులను పరామర్శించారు. ఎస్ఐ నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాలి నడకగా గండి క్షేత్రంకు అయ్యప్ప స్వాములు



**ముద్దనూరు మేజర్ న్యూస్:**ముద్దనూరు లోని అయ్యప్ప స్వామి మఠం దగ్గర నుండి అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులువ్ కాలి నడకగా గండి వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకోవడానికి వైస్సార్ కడప జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు గురప్ప ఆద్వర్యం లో బయలుదేరారు, శ్రీనివాసులు, నారాయణ స్వామి యాదవ్,ఆకుల అశోక్ కుమార్, దుద్దు,సురేష్, రామాంజనేయులు,రాంబాబు, ఇతర అయ్యప్ప స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

## కోమన్నుతలలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని కోమన్నుతల గ్రామ సచివాలయ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాడు రమాదేవి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని ఈ ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అలాగే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మన సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని అలలపాటి రమాదేవి అన్నారు. ఆమె చేతుల మీదుగా వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను సమీపాన ఎగురవేశారు. కోమనూతల ఉపసర్పంచ్ పుల్లారెడ్డి, తాతి రెడ్డి పల్లె సర్పంచ్ మల్లి కేశవరెడ్డి, జడ్పిటిసి పుష్ప, ఎంపీటీసీ రవి, వెలిదండ్ల మల్లికార్జున్ రెడ్డి, ఎగువపల్లి గంగాధర్ రెడ్డి, నాగచంద్రారెడ్డి, రవి చంద్రారెడ్డి, కన్వీనర్ నాగేంద్ర నాగేందర్ రెడ్డి, కన్న పాపయ్య పల్లె రమేష్ రెడ్డి, బోనాల నిరంజన్ రెడ్డి, కోమనూతల హేమాపతి రెడ్డి, రామన్నతలపల్లి జగన్మోహన్ రెడ్డి, లోపట్నూతల భూషణ్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జూదరులను అరెస్టు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**పోరుమామిళ్ల మండలం కృష్ణం పల్లె గ్రామం నందు పేకాట ఆడుతున్న ఐదు మంది జూదరులను ఎస్సై మల్లికార్జున్ రెడ్డి వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1890 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారందరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నిమ్మనపల్లెలో ఐదుగురు జూదరులు అరెస్ట్

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :**పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలంలోని సైదాపేట వద్ద పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. సిబ్బందితో కలసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించామని చెప్పారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 2490 సీజ్ చేశారు. గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

## పారిశుద్ధం పనులను చేపట్టాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**లక్కిరెడ్డిపల్లి మండలంలో పారిశుద్ధ్యం పనులను చేపట్టాలని డీఎల్పిఓ హరి నారాయణ అధికారులకు సూచించారు.ఈరోజు లక్కిరెడ్డిపల్లి లోని ఎంపీడీవో సభ భవనంలో మండలంలోని సెక్రటరీలు,సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పనులను చేపట్టి దోమల బారి నుండి ప్రజలను రక్షించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సమస్య మెరుగుపరుచుటకు చర్యలు చేపట్టాలని నీటిని వృధా చేయకుండా పలు జాగ్రత్తలు, త్రాగునీటి అవసరాలు పై కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు.ఎప్పటికప్పుడు త్రాగునీటి బోర్లను రిపేరు చేయించేలా సర్పంచులతో కలిసి చర్యలు చేపట్టాలన్నారు గ్రామీణ నీటి సరఫరా ప్రజలకు అందేలా చూడాలన్నారు. వర్షాకాలం కాబట్టి నీటి గుంతల్లో బోరింగ్ దగ్గర చేత బావులు దగ్గర గ్రీన్ అంబాసిడర్ లతో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ సున్నము చల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి పట్నాయక్ ,సెక్రటరీలు సుదర్శన్ రెడ్డి, ఇమం భాషా, ఇస్మాయిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేని భవనములు తొలగించండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని బద్వేల్ రెవిన్యూ డివిజన్ పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కువగా అనుమతులు లేని భవనములు మరియు లే అవుట్లను గుర్తించి వాటికి అనుమతిని పెంపొందించమని మరియు లేనియెడల అనుమతి పొందని భవనములు మరియు లేఅవుట్లను తొలగించడానికి వెనకాడొద్దని మంగళవారం పోరుమామిళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణ సింగ్ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇవ్వడం జరిగింది ఇందు మూలంగా ప్రజలకు తెలియజేయడం కార్యక్రమంలో సంబంధిత అధికారులు పోరుమామిళ్ల పంచాయతీ ఈవో వెంకటసుబ్బయ్య జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ సచివాలయ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కండిషన్ ఉంటేనే రోడ్డుపైన తిప్పండి

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :** నిమ్మనపల్లి మదనపల్లి రోడ్డులో ఆదివారం మినీ బస్సు ఆటో ఢీకొన్న సంఘటనలు 9 మంది తీవ్రంగా గాయపడగా ఓ మహిళ దుర్మరణం చెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటన అనంతరం నిమ్మనపల్లి ఎస్సై రామకృష్ణ స్పందించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వాహన డ్రైవర్లు యజమానులకు సోమవారం నిమ్మనపల్లెలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. నాలుగు చక్రాల వాహనాలు ఎం.వి.ఐ నిబంధనల ప్రకారం కండిషన్ పై ఉంటేనే రోడ్లపైన తిప్పాలని నిమ్మనపల్లి ఎస్సై రామకృష్ణ అన్నారు. నిమ్మనపల్లి లో ప్రైవేట్ మినీ బస్సులు వాహనాల యజమానులకు సోమవారం రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నాలుగు చక్రాల వాహన యజమానులు డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అందరూ వాహనాలకు ఎఫ్సి,రికార్డులు, పొల్యూషన్, లైసెన్సులు, ఇన్సూరెన్స్ తదితరాలు పర్ఫెక్టుగా కలిగి ఉంటేనే రోడ్డుపై వాహనాన్ని నడపాలన్నారు. లేకుంటే రోడ్లపైకి వస్తే వాహనాలను తనిఖీ చేసి పైన పేర్కొన్నవి ఏమి లేకపోయినా వారిపై కేసులో నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు

## చిట్వేలి ఉపాధి హామీ అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజల పాలిట అక్షయపాత్రగా పనిచేస్తుంది అనడంలో సందేహమే లేదు గ్రామస్థాయిలో ఉపాధి హామీ పని తీరుపై కొంతవరకు సంతృప్తిగా ఉన్నప్పటికీ అధికారుల రికార్డుల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యం చేయడం తీవ్ర చర్చాంసనీయంగా మారింది ఎక్కడో రహస్యంగా భద్రపరచవలసిన రికార్డులు ఉపాధి హామీ కార్యాలయ మెట్లు క్రింది భాగంలో వేసి ఉండడం అక్కడికి ఉపాధి హామీ అధికారులతో పాటు ప్రజలు అనేకమంది ఉపాధి హామీ కార్యాలయానికి తమ పనుల నిమిత్తం వెళుతుంటారు అంత బహిర్గతంగా రికార్డులు వేసినప్పుడు వాటికి భద్రత ఎంతవరకు ఉంటుంది అని చిట్వేలి మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు తక్షణమే స్పందించి ఉపాధి హామీ రికార్డుల కు సరైన భద్రత కల్పిస్తారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎండియు బియ్యం ఆటోలపై ప్రధాని బొమ్మ ముదించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ఎండియు బియ్యం ఆటోలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని బిజెపి డిమాండ్ ఎం డి యూ బియ్యం ఆటోల పైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని కోరుతూ జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులకు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరోనా కష్టకాలంలో ఏ ఒక్కరు ఆకలితో బాధపడోద్దని ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం పథకం కింద ప్రతి ఒక్కరికి ఉచితంగా ఐదు కేజీలు బియ్యం లేదా గోధుమలు పంపిణీ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఈ పథకాన్ని మరో ఐదు సంవత్సరాలు పొడిగించిన ప్రధానమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు అయితే ఎం డి యు ఆటోల పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రధాన మంత్రి ఫోటో కూడా ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓరుగంటి పెద్దలయ్య, భాస్కర్ సుధాకర్, చెవిటి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యికోట్లతో పీలేరుని అభివృద్ధి చేశా : నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్:**ఐదు సంవత్సరాల మునుపు తాను తన అన్న ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి పీలేరు మండలాన్ని సుమారు 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని ప్రస్తుతం అభివృద్ధి శూన్యమని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పీలేరులోని పద్మావతి నగర్ సత్తార్ నగర్ వీధులలో ప్రచారం సాగించారు . ప్రతి వీధిలోను ఆయనకు ఓటర్లు నీరాజనాలు పలికారు గత ఎన్నికలలో మీకు ఓటు వేయకుండా పొరపాటు చేశామని నాలుగు నెలల తర్వాత వచ్చే ఎన్నికలలో మీకు తప్పకుండా ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ఈ ప్రాంతవాసులు హామీ ఇచ్చారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధిలో పార్టీలతో పని లేకుండా అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చానని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు మురికినీటి కాలువలు ఐమాక్స్ వీధి దీపాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుపతి మదనపల్లి చిత్తూరు కడప మార్గాలలో డివైడర్లను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు వేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశామని నాలుగు రోడ్ల కూడలిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోటపల్లి బాబు రెడ్డి ,మల్లెల రెడ్డి భాష ,శ్రీకాంత్ ,రెడ్డి అప్ప రెడ్డి, షౌకత్ చాంద్ బాషా సుబ్బయ్య పురం రామ్మూర్తి అమర్నాథ్ రెడ్డి రామకృష్ణారెడ్డి కే శ్రీనాథ్ రెడ్డి స్పోర్ట్స్ మల్లీ, పోలిశెట్టి సురేంద్ర, కంచి సూరి, లక్ష్మీకర్, ఎర్రం రెడ్డి మునాఫ్ మహమ్మద్ పిర్, ఆబిద్, మిట్టమీద శివ,మల్లెల సాధన లక్ష్మీకాంతమ్మ దేవమ్మ, రమాదేవి, జనసేన నాయకులు బెజవాడ దినేష్, కలప రవి, మోహనకృష్ణ, గజేంద్ర, గౌస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని పాలన సాగిస్తున్నట్లు కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులకు చెందిన భవనాలను ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి ప్రారభించారు. ముందుగా రెడ్డయ్య కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఎంపి ప్రారభించారు. అనంతరం బిడ్డాలమిట్ట ప్రాంతంలో పశుప్రాంతీయ వైద్యశాలను ప్రారభించారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో రెండు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్ఆర్ సభా మందిరాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్ రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రీ, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్రఓబుల్ రెడ్డి, రోడ్డు భవనాలశాఖ ఇఇ సిద్దారెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతివలకు ఆదాయం.. ప్రజలకు సులభదాయం

**-విజయవంతంగా మహిళా చేయూత మార్ట్**

**-మహిళా మార్ట్ లో తక్కువ ధరకే నిత్యవసర సరుకులు**

**-స్వయం సహాయక సంఘాల మహిళాల ద్వారా నిర్వహణ**

**-నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకే పొందుతున్న ప్రజలు**

**కడప బ్యూరో మేజర్ న్యూస్:**మహిళలు తలచుకుంటే ఏదైనా సాదించలేనిది లేదని నిరూపణకు నిదర్శనం.. జిల్లాలోని మహిళా చేయూత మార్ట్"లు అని ప్రస్తుతం సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాల్స్, ఆన్ లైన్ ఆఫర్ల పోటీ ట్రెండ్ లో కూడా వ్యాపారంలో తట్టుకుని అందరికన్నా భిన్నంగా ఆలోచిస్తూ డ్వాక్రా సభ్యుల సహకారంతో చక్కగా పనిచేస్తున్నాయి. డ్వాక్రా సభ్యుల సహకారంతో పాటు అందరి కృషి వల్ల చక్కగా మార్ట్ నడుస్తోంది. ఒకవైపు, అధికారుల పర్యవేక్షణ, మరోవైపు ప్రజల ఆధరణతో మహిళా చేయూత మార్ట్"లు చక్కని ఫలితాలనిస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం వేస్తున్న అడుగులు సత్ఫలితాలు స్తున్నాయి. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రారంభించిన 'చేయూత మహిళా మార్ట్' లు విజయవంతంగా నడుస్తున్నాయి. మహిళ షేర్ హోల్డర్ గా, వారి ఆధ్వర్యంలోనే ఈ మార్ట్ లను నిర్వహిస్తున్నారు. వీటిని ప్రత్యేక సొసైటీ ద్వారా పర్యవేక్షిస్తూ ఉండడంతో వ్యాపారం పారదర్శకంగా సాగుతోంది. వైఎస్సార్ జిల్లావ్యాప్తంగా 37,576 మహిళ స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటిలో 399795 మంది సభ్యులు ఉన్నారు. మార్ట్ ఏర్పాటు చేసే ప్రాంతంలోని సంఘాల్లో ఉన్న సభ్యుల నుంచి ఉత్సాహవంతులైన పదిమందిని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ఎన్నుకుంటారు.

**ఖాజీపేటలోని మహిళా చేయూత మార్ట్**

గత ఏడాది నవంబర్ నెలలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా మహిళా మార్ట్ ను ప్రారంభించారు. ఖాజీపేట మండల సమాఖ్య పరిధిలో స్వయం సహాయక




1150 సంఘాల భాగస్వామ్యంతో రూ.24.07 లక్షల పెట్టుబడితో మహిళా మార్ట్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఖాజీపేట లాంటి చోట మహిళామార్ధులు విజ యవంతంగా నడుస్తాయా అని అందరూ భావించారు. అయితే డ్వాక్రా మహిళల సహకారం.. అధికారుల పర్యవేక్షణతోపాటు మార్కెట్లో లభించే ధరలకంటే తక్కువ ధరకు, నాణ్యమైన సరుకులను వినియోగదారులకు అందించేలా సిబ్బంది కృషి చేశారు. ఫలితంగా 5 నెలల్లోనే రూ. కోటికి పైగా వ్యాపారం చేస్తూ విజయవంతంగా మహిళామార్ట్ నడుస్తోంది. ఈ మార్ట్ లో డ్వాక్రా ఉత్పత్తులతోపాటు బయట వస్తువులు కూడా బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే బ్రాండెడ్ సరుకులు, నాణ్యమైన నిత్యావసరాలు విక్రయిస్తున్నారు. తాజా ఉత్పత్తులకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. నిత్యవసరాలు సరఫరా చేసే రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నారు. మహిళలకు అవసరమైన అన్ని రకాల వస్తువులు సరసమైన ధరకే అందిస్తున్నారు. కేవలం నాలుగు శాతం నుంచి అయిదు శాతం మాత్రమే లాభం వేసుకొని సరుకులు విక్రయిస్తున్నారు. దీంతో అన్నితి కాలంలోనే మంచి ఆదరణ లభించింది. గత నెల చివరి నాటికి ఈ మార్ట్ మొత్తం 245 రోజులపాటు పనిచేయగా, రోజుకు సగటున రూ.లక్షకు పైగా విక్రయాలు జరిగాయి. ఇప్పటివరకు రూ.1,53,60,000 మేర వ్యాపారం లభించింది. ఫలితంగా పొదుపు మహిళలకు ప్రయోజనం చేకూరుతుంది. రాష్ట్రంలోనే అధిక విక్రయాలు చేసే మార్ట్ గా ఖాజీపేట నిలిచింది. ఖాజీపేటలో మహిళా మార్ట్ విజయవంతం కావడంతో బద్వేలులో ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలో పులివెందుల, బద్వేల్, ఖాజీపేటల్లో మూడు మార్ట్ లు ఏర్పాటు అయ్యాయి. ఈ మూడు చోట్లా మహిళా మార్ట్ లు విజయవంతం కావడంతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు వేంపల్లి, పోరుమామిళ్ల లోనూ ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.



**లాభాలు అన్నీ సభ్యులకే**

నా పేరు పి.లక్ష్మీదేవి మాది అప్పనపల్లి విలేజ్ ఖాజీపేట మండలం వైఎస్సార్ జిల్లా. గ్రామ సమైక్య అందులో కాసినాయన గ్రూపులో మహిళా సభ్యురాలిని. మేము ఇక్కడ చేయూత మహిళ మార్ట్ ఏర్పాటు చేసుకున్నాము. డ్వాక్రా సంఘ సభ్యులు అందరమూ ఇక్కడ రూ.300 సభ్యత్వము వాటా ధనముగా కట్టించుకున్నారు. మేము అందరమూ ఇష్టంగా కట్టినాము. సంఘ సభ్యులందరము కలిసి ఈ మార్ట్ ను పెట్టుకున్నాము. నాణ్యమైన సరుకులు సరసమైన ధరలు మాకు అందుబాటులో ఉన్నవి దాని నుంచి వచ్చిన లాభాలు మా సంఘ సభ్యులకు ప్రతి సంవత్సరం ఆడిట్ జరిపి వచ్చిన లాభాలను తిరిగి మా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ మార్టు పెట్టినప్పుడు నుంచి కూడా సరుకులన్నింటివి కూడా రీజనబుల్ రేట్లలో ఉన్నవి. దీనికి జగనన్న మహిళ చేయూత తరపున పై అధికారులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ మార్టు ఇలా పెట్టడానికి కారణమైన ఏపిఎం నుంచి ఏసీ, పిడి, కలెక్టర్, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదములు.



**నాణ్యమైన వస్తువులు ఇస్తున్నాం..**

నా పేరు ఎం.లక్ష్మీదేవి, పట్టిమీద పల్లి వైఎస్సార్ జిల్లా. ఖాజీపేట మండలంలో మహిళా చేయూత మార్ట్ లాస్ట్ ఇయర్ నవంబర్ 28న స్టార్ట్ చేసినాము స్టార్ట్ చేసినప్పుడు నుంచి మార్ట్ అనేది ప్రతిరోజు ఒక లక్ష చొప్పున ఎక్కువగా జరుగుతున్నది. దీనివలన సభ్యులందరికీ మంచి లాభాలు జరుగుచున్నాయి. నాణ్యమైన ధరలకు నాణ్యమైన అతి తక్కువ ధరలకు నాణ్యతమైన వస్తువులు ఇస్తున్నాము. కాబట్టి సభ్యులందరూ ఇక్కడికే వచ్చి నిత్యవసర సరుకులు కొనడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ సభ్యురాలు కూడా రేటు ఇక్కడే తెలుసుకోవడం జరుగుతుంది. ఇంట్లో భర్త చేత కాకుండా ఇంట్లో మహిళా సభ్యులు స్వయంగా వచ్చి చేయూత మార్టు వలన సంఘ సభ్యులందరికీ కూడా చాలా మంచిగా ఉంది. ప్రభుత్వ సహకారంతో జిల్లాలో డ్వాక్రా మహిళలు బలమైన ఆర్థిక శక్తులుగా అభివృద్ధి పథంలో వెళుతున్నారు. మండల సమాఖ్యల ఆధ్వర్యంలో జీవనోపాధి కార్యకలాపాలు మరింత ముమ్మరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగా మరిన్ని మహిళా మార్ట్ల పేరుతో సూపర్ బజార్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మహిళా మార్ట్ లు దోహదపడతాయి. జిల్లాలోని మహిళా మార్ట్ ల ద్వారా మహిళాలు లాభాలు గడిస్తున్నారు. జిల్లాలో మరిన్ని మహిళా మార్ట్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

# రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జగనే మరోసారి సీఎం కావాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని జమ్మ లమడుగు నగర పంచాయతీ చైర్పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధి లోని 11,12 వార్డు సచివాలయం పరిధిలో నిర్వ హించిన వై ఏపీ నీడ్ జగన్ కాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గత నాలుగున్నరలుగా పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదు ద్యమా చేస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నంది స్తున్నారని అన్నారు. టిడిపి జమానాలో ప్రజలకు ఏం చేశారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు ఇలా ఉందో ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన బుక్ లెట్ ను ప్రజలకు అందజేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వేల్పుల శివమ్మ, కౌన్సిలర్ పొచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, ఈశ్వరెడ్డి, వెంకట్ రెడ్డి , వైస్ చైర్మన్ సింగరయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్ మార్బుల్ శీను, సీనియర్ నాయకులు రిషికేశ్వర్‌రెడ్డి,వేణుయాదవ్,మార్బల్ శ్రీను సచివా లయఉద్యోగులు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ శివమ్మ

# గ్రంథాలయ వారోత్సవాలలో ఆటల పోటీలు ముగింపు

బహుమతులు అందజేసిన ముఖ్య అతిథులు..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా వల్లూరు శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతిరోజు ఘన ంగా నిర్వహించారు, ప్రతిరోజు విద్యార్థిని విద్యా ర్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించిన గ్రంథాలయ శాఖ అధికారిని డి వెంకటేశ్వరమ్మ, సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రంథాలయ అధికారిని డి వెంక టేశ్వరమ్మ పిలుపు మేరకు వల్లూరు సచివాలయం సోషల్ వెల్ఫేర్ ప్రవీణ, జడ్పీహెచ్ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ నిర్మల, శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాం డెంట్ ఆంజనేయులు (అంజి), ప్రిన్సిపాల్ మంజుల, ఉత్తమ రెడ్డి లు వచ్చి కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అంద జేశారు, విద్యార్థిని విద్యార్థు లను అభినం దించారు, చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు





# నాడు - నేడుతో అంగన్వాడీ భవనాలకు మహర్ధశ

– ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ భవనాల రూపురేఖలు మారుస్తామని ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళ వారం మదనపల్లి పట్టణంలోని స్థానిక సిడిపిఓ కార్యాలయం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలకు నాడు-నేడు పనులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిడి ధనలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 11 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 717 అంగన్వాడి భవనాలు ఉన్నాయన్నారు.నాడు - నేడుకింద86 భవనాలు మర మ్మతులకు ఎంపికయ్యాయ న్నారు. మరో 141 నూతన భవనాలు మంజూర య్యాయ న్నారు.నాడు - నేడు కింద అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తుల పనుల ఐసిడిఎస్ సూపర్వైజర్ల లాగిన్ ద్వారా జరుగుతాయ న్నారు.నాడు - నేడు నిధుల ద్వారా అంగన్వాడీ భవనాలకు ఫ్లోరింగ్,పెయిం టింగ్,త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడంజరుగుతుందన్నారు.అంగన్వాడీ భవ నాలఅభివృద్ధికిరాష్ట్రప్రభుత్వంప్రత్యేక శ్రద్ధ తీసు కుంటోందన్నారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలకు విచ్చేసి గర్భిణీలు, బాలింతలు,పిల్లలకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుంద న్నారు.ముఖ్యంగా వైయస్సార్ పోషణ కిట్ల ద్వారా 11 రకాల పోషకాహారాలను అందించడం జరుగు తుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు మదనపల్లి, తంబళ్లపల్లి,బి.కొత్తకోట ప్రాజెక్టుల పరిధిలోని సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇదే తరహాలో మిగిలిన ఎనిమిది ప్రాజెక్టుల పరిధిలోని ఐసిడిఎస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సిడిపిఓ ఎ.సుజాత,ఐసిడిఎస్ సూపర్వై జర్లు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన

పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాల యాలను స్థాపించి దానికి అనుబంధంగా వాల ంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అవినీతికి, వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి నేడు దేశమంతా కీర్తిస్తు ందని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న బయ మ్మ తోట సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈకార్యక్రమం ముందుగా ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళి, వైసీపీ నాయకులు కడియాల లక్ష్మి నారాయణ, కౌన్సిలర్స్ ఖాదర్, కాంతమ్మ ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజ లకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 30 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్‌ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగుర వేయడం జరిగింది, కార్యక్ర మంలో వార్డ్ కౌన్సిలర్ కోడి రమణ, గాజుల శైలజ , రవి, డానియల్ బాబు,పద్మనాభ రెడ్డి , కిరణ్ పార్టీనాయకులులాయర్ ఒబుల రెడ్డి,రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బయ్య,సిద్దయ్య, సోపాల్ వీర,బ్యాటరీ ప్రసాద్,కొంగణపల్లిరవి, ఆకుల సుభాష్, శ్రీరా ములు,చాగలేటి జయ, గంగిరెడ్డి,నాయుడు, సప్టైస్ మధు,కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి సచివాలయం కన్వినర్ లు ,సోమ శేఖర్,నవీన్,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఏక్ భారత్ శ్రేష్ఠా భారత్ క్యాంపులో పాల్గొన్న మిట్స్ విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎన్.సి.సి విభాగానికి చెందిన ఆరుగురు క్యాడెట్స్ పంజాబ్ లోని రూప్నగరులో జరిగిన ఏక్ భారత్ శ్రేష్ఠా భారత్ క్యాంప్ నందు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.కె.మహేష్,ఆనంద్ రెడ్డి,రేణు శ్రీ,షణ్ముఖ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి సిద్ధిరామిరెడ్డిలు 35 ఆంధ్ర బెటాలియన్,చిత్తూర్ నుంచి పంజాబ్ కు వెళ్లినట్లు ఆయన అన్నారు.దేశ నలుమూల నుంచి ఈ కార్యక్ర మానికి విచ్చేశారని,భారతదేశంలో "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ భావజాలాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.ఇందులో క్యాడెట్లకు దేశంలోని ప్రజలలో ఉమ్మడి గుర్తింపును పెంపొందించడానికి,సుసంపన్నమైన వారసత్వం మరియు సం స్కృతి,రాష్ట్రాల ఆచారాలు సంప్రదాయాలను ప్రోత్సహించాలనే ధ్యేయంతో క్యాడెట్లకు శిక్షణను అందజేశారన్నారు.దేశంలోని పౌరులందరిలో 'ఒకే దేశం' అనే భావనను పెంపొందించడంలో సాంస్కృతిక పరస్పర చర్యలు సహా యపడతాయన్నారు.ఈక్యాడెట్లనుకళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్,ఎన్.సి.సిలెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

# ఇంటింటికి శ్రీఅయోధ్య రామ అక్షింతలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** శ్రీ అయోధ్య రామ మందిర్ నిర్మాణం భారత దేశంలోని రామ భక్తులచే నిర్మించి, జనవరి 22వ తేదీన ప్రారంభించే సమయంనకు దేశంలోని ప్రతికుటుంబంనకు శ్రీరాముని ఆశీస్సులు ఎప్పుడు మనకు ఉండాలని అయోధ్య నుండి 60 మంది పీఠాదిపతులచే హెూమం చేసి పంపబడిన అక్షింతలు నేడు సాయంత్రం 3 గంటలకు ములకలచెరువు కరెంట్ ఆఫీస్ సమీపంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం నుండి భక్త బృందంచే, మంగళవాయిద్యాలతో, బాణసంచా పేల్చుతూ ఊరేగింపుగా పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ ఆంజనేయ దేవస్థానం వరకు తీసుకొని ఊరేగింపుగా వెళతారు. ఈ ఊరేగింపులో రామభక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ రాముని కృపకు పాత్రులు కాగలరని శ్రీరాజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కరుణాకర్ ఆచారి, బాలయ్య స్వామి, శంకరప్ప, రెడ్డెప్ప రెడ్డి, కె.వీరభద్ర, గణేష్ మరియు మండల భజన బృందాలు తెలిపారు.

# సేవే మా లక్ష్యం

శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్
కూన ఈశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** సేవే మా లక్ష్యం అంటూ ఏదో ఒక రూపాన సేవ లందిస్తూ పేద ప్రజలకు, యాచకులకు, అనాధలకు అండగా నిలుస్తూ సేవా భావంతో అన్నదానంతో పాటు పలు రకాల సేవలు అందిస్తున్న శ్రీ వెంక టలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి కి ఘనంగా సన్మానం, కరోనా మహమ్మారి దెబ్బకు ప్రపంచమంతా భయపడి, కుటుంబంలో మనిషి చనిపోతే కుటుంబ సభ్యులే దగ్గరికి రాని టైంలో నేనున్నానంటూ శ్రీ వెం కటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేయడం అభినంద నీయం,ఇలాఆయనసేవలను గుర్తించి, అంతర్రాజతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా కడప పట్టణంలో ఆల్ షిఫా సేవా సంస్థ, యష్ ఆర్ పి సేవా సంస్థ ఆధ్వర్యంలో, సేవకుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి వల్లూరు మండలం బీచువారిపల్లిలోని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిని ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రశంసపత్రంఅందజేశారు, ఈ సందర్భంగా కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సేవే నా లక్ష్యం, నేను సేవ చేయడం నాకు దేవుడిచ్చిన వరంల భావిస్తున్నాను అన్నారు,నాకుసన్మానం,ప్రశంసా పత్రం అందజేయడం వలన, నాకు మరింత ఉత్సాహంగా, సేవ నా లక్ష్యంగా భావిస్తూ ముందుకెళ్లేందుకు అని అన్నారు..



# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

– క్లస్టర్ ఇంచార్జి తాటిగొట్ల వెంకట సుబ్బారెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెన్నూరుక్లస్టర్ ఇంచార్జి తాటిగొట్ల వెంకట సుబ్బారెడ్డితెలిపారు. కమలాపురం నియోజకవర్గ ఇంఛార్జి పుత్తా నరసిం హారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రామ నపల్లి గ్రామంలోతాటిగొట్లవెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులుఇంటింటికీతిరిగి కర పత్రాలను పంపిణీ చేశారు.చంద్రబాబు హయాంలోరెండుతెలుగురాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రపంచ వ్యాప్తంగాఅభినం దనలులభిసున్నాయని వార న్నారు.చంద్రబాబు ప్రవేశపెట్టిన మిని మేనిఫాస్టోను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం జగన్‌పాలనలో దౌర్భాగ్య స్థితిని చూసి ప్రజలు ఈసరించు కుంటున్నారని తెలిపారు.వైసీపీ పాలకులు అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్ష నాయకులపై అ క్రమ కేసులు బనాయించి దృష్టి మళ్లించే ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలు గుర్తిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి టీడీపీకి అధికారం కట్టబెట్టేం దుకు సిద్ధంగా ఉన్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో పుత్తా నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది మన్నూరుఅక్బర్,బీసీ సెల్ పార్లమెంటరీ అధికాం ప్రతినిధివేల్పులసుబ్రమణ్యం,ముండ్ల నరసిం హారెడ్డి,ఐటీడీపీ ఛాంపియన్ యమల మణికంఠ ,బుక్కన తిలక్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్ర యాదవ్ ఒక పెద్ద సైకో..

– వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ

– జగన్ పై ఆరోపణలన్నీ అవాస్తవాలే – చంద్రబాబు డైరెక్షన్ లోనే ఫిర్యాదు



**వేముల మేజర్ న్యూస్:** భారత చైతన్య యువజన పార్టీ పై వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఫైర్ అయ్యారు.మంగళవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేములలో తమ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ ఒక పెద్ద సైకో అని తీవ్రస్థాయిలో విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై సోమవారం పులివెందుల స్టేషన్ లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. జగన్ పై చేసిన ఆరోపణలన్నీ పచ్చి అవాస్తవాలే అన్నారు. చంద్రబాబు, జనసేన బీజేపీ ల డైరెక్షన్ లోనే బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ కేసు పెట్టారన్నారు. జగన్ పాలనలోనాలుగున్నర సంవత్సరాలుగా అక్రమాలు జరుగుతుంటే ఇంతవరకు గాడిదల కాస్తున్నారా అంటూ రామచంద్ర యాదవ్ పై ద్వజమెత్తారు. చంద్రబాబు మెప్పుకోసం ఇలా అడ్డగోలు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్ కు వస్తున్న ఆదరణ చూసి కొంతమంది బడా నాయకులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఇందులో కొంత మంది బడా నేతలు రామచంద్ర యాదవును కూడా పావుగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఇంతవరకు చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ,చంద్రబాబు బి టీమ్ అయిన బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి అనుకుంటే వీరికి తోడు రామచంద్ర యాదవ్ తోడవడం శోచనీయమన్నారు. ఈ దుష్ట త్రయాన్ని రాష్ట్రం నుంచి తరిమి కొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందన్న వాస్తవాలు గ్రహించిన రామచంద్ర యాదవ్ వంటి దుర్మార్గులు జగన్ పై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. జగన్ పై చేసిన ఆరోపణలు రామచంద్ర యాదవ్ నిరూపించగలడా అని ఆమె సవాల్ విసిరారు. ఇకమీదట ఇలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని రామచంద్ర యాదవ్ ను గట్టిగా హెచ్చరించారు. పులివెందల స్టేషన్ లో జగన్ పై అసంబద్ధప్రకటనలు చేసినందుకు రామచంద్రయ్య యాదవ్ వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని గంగాదేవి డిమాండ్ చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం



మాట్లాడుతున్న సిఐ జీవన గంగనాధ బాబు

**రామపురం మేజర్ న్యూస్ :** మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని కట్టడి చేస్తామని లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగానాథ్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో తమ సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. జాతీయ రహదారిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెడతామని టూ వీలర్స్ లో ప్రయాణం చేసే వాహనదారులు తప్పకుండా ఎలిమెంట్. తగు రికార్డులు తప్పకుండా ఉండాలన్నారు. గ్రామాలలో తమ సిబ్బంది గస్తీనిర్వహిస్తూ పర్యటిస్తు ఉంటారని గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ సిబ్బందికి గాని వెంటనే తమకు ఫోన్ ద్వారా సమాచారాలు అందించాలన్నారు. ఏ సమస్యలు ఉన్న వెంటనే తమకు ఫోన్ ద్వారా గాని స్వయంగా గాని సంప్రదించాలన్నారు. ప్రతి గ్రామంలో తమ సిబ్బందితో గస్తీ ఏర్పాటుచేశామని గ్రామాలలో సమస్యలు లేకుండా చూస్తామన్నారు. జాతీయ రహదారిలో వాహనదారులు తమ వాహనాలను అతివేగంగా నడపకుండా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి. ఎ ఎస్ఐ శ్రీనివాస్ శర్మ. సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ పార్టీ పాలన

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** గడప గడపలో సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని,అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయా లన్నదే సీఎం జగనన్న లక్ష్యం అని, 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు మంగళవారం ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కార్యక్రమంలో భాగంగా నగరిగుట్ట సచివాలయం నందు సచివాలయంకు సంబంధించిన ప్రజలకు ఇప్పటి వరకు 30కోట్ల 80 లక్షల33వేల 738 రూపాయల మొత్తం వెచ్చించి డిష్ ప్లే బోర్డ్ ఏర్పాటును మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్.మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జూబ్లీ బస్టాప్ సర్కిల్లో పార్టీ జండాను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్ర్మంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప,స్టేట్ సివిల్ సప్లిస్ డైరెక్టర్,పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి,జె.సి.ఎస్.ఇంచార్జ్ చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్,కౌన్సిలర్లు మల్లికార్జున, గుల్జార్, కోడి రమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, రసూల్ కన్వీనర్లు బాలయ్య, కుల్లాయమ్మ,రఫీ, నాయ కులు పద్మ నాభరెడ్డి, వీరా రెడ్డి, మస్తాన్, రవి, సంపత్, నాగ రాజు,గుడ్డు రమణ, నాని,మస్తాన్, చలపతి, ఈశ్వరయ్య, రాజేష్,పవన్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారదులు,ప్రజలు పాల్గొన్నారు.



# వలసలు వెళ్లకుండా రైతులకు ఉపాధి హామీ పనులు



**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** కే.వీ పల్లి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినందువలన గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి లేక వలసలు వెళ్ళకుండ వారికి మండలంలోని ఉపాధి హామీ పథకం పనులు కల్పించడం జరిగింది.మంగళవారంగ్రామీణ ఉపాధి హామీ పథక సంచాలకులుమద్దిలేటి గర్నిమిట్ట , దిన్నే హరిజనవాడ నందు ఉపాధి హామి పథకంలో జరుగుతున్న చెరువు చుట్టు కందకాల పనిని అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ మన మండలం కరువు మండలంగ ప్రకటించడం జరిగింది. శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి గజ్జల శృతి మండలంలో రైతులు కూలీలు బయట ప్రాంతానికి వలసలు వెళుతున్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రస్తావించారు. గ్రామ ప్రజలు వలసలకు వెళ్లకుండా 100 రోజుల పనిని 150 రోజులకు పెంచడం జరిగింది. కాబట్టి అందరు ప్రతి పంచాయతీ నందు కూలీలుఉపాధిహామీపథకంలోపనినీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఒక రోజు కూలి 275/- రూపాయలు కాగా ఒక కుటుంబానికి పని చేస్తే 100 రోజులకు 27200/- ఆదాయం పొందవచ్చనీ తెలియచేశారు.కార్యక్రమంలోఉపాధిహామీ క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విరాళం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాజంపేట టిడిపి నేత ఘంటా నరహరి ప్రకటించిన 15 లక్షల రూపాయల విరాళాన్ని గంటా ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధులు మితిలేష్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు టైల్స్ నరసింహ మాట్లాడుతూ ఇప్పటికే ఘంటా నరహరి తమ ఆలయానికి రెండు లక్షలు విలువ చేసే వెండి కిరీట ధారణను, లక్ష 16 వేల రూపాయలను అన్నదానానికి అందజేశారని, తిరిగి 15 లక్షల రూపాయలు అందజేయడం ఆలయ కమిటీ తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ స్వామి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంబయ్య గారి లక్ష్మీనరసయ్య మన్నేరు లక్ష్మీనరసయ్య, పశావుల నారాయణస్వామి ఆలయ ధర్మకర్తలు హరి తదితరులు పాల్గొన్నారు.

## యన్ఆర్ఐ టిడిపి కువైట్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** యన్ ఆర్ ఐ టిడిపి కువైట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ రెగ్యులర్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా పాలాభిషేకం చేశారు ఈసందర్భంగావారు మాట్లాడుతూ బెయిల్ ఇవ్వడం శుభపరిణామము రాబోయే ఎన్ని కలలో తెలుగు దేశం పార్టీ –జనసేన కూటమి భారీ మెజారిటీ తో విజయం సాధిస్తాయని అన్నారు ఎన్.ఆర్.ఐ టిడిపి కువైట్ పర్వానియ కోఆర్డినేటర్ కొల్లపనేని రమేష్ ,బిసి అధ్యక్షులు శంకర్ యాదవ్, పర్వానియ కారునిర్వకసభ్యుడుమల్లిశెట్టిరవి,పతకమూరుశ్రీరాములుఒలేటిరెడ్డియ్య నాయుడు,మల్లికార్జుననాయుడు,రెడ్డయ్య,నర్సారెడ్డి,టిడిపికార్యకర్తలు, పాల్గొన్నారు



# ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



## రాయచోటి డి.ఎస్.పి మహబూబ్ బాషా

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ఎవరైనా దొంగతనాలకు పాలు పెడితే కఠిన చర్యలు తప్పవని రాయచోటి డి.ఎస్.పి ఎస్ మహబూబ్ బాషా హెచ్చరించారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లి మండలం చిన్నబిడికి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత నెల 17వ తేదీ రాత్రి వెండి ఆభరణాలు అపహరించారు దీంతో కేసు నమోదు చేశారు అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు సుండుపల్లి ఎస్సై రామకృష్ణారెడ్డి ఏఎస్ఐ వెంకటరమణ హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ నరసింహ మోహన్ దీప్లా నాయక్ సంబేపల్లి శివ రాజేంద్ర లు టీమ్ గా ఏర్పడి అయితే సోమవారం సాయంత్రం రాయవరం క్రాస్ దగ్గర ముగ్గురు ముద్దాయిలు అరెస్టు చేసినట్లు తెలిపారు 1 నిడుమామిడప్ప నెంబర్ పూలకుంట మండలం సత్యసాయి జిల్లా 2 ఆవుల రామకృష్ణ అమ్మ సముద్రం చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక 3 ఆవుల మల్లికార్జున కోనంపేట గ్రామం లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లా గా గుర్తించారు నేను విచారించుగా మోటార్ సైకిల్ లో వచ్చి దొంగతనం చేసి వాటిని తీసుకుని లక్కిరెడ్డిపల్లె అక్కడ ఉన్న కుప్పం మల్లికార్జున ఆచారి వద్ద వెండిని కరిగించి అచ్చులుగా చేసినట్లు చెప్పారు అనేక ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు సెప్టెంబర్ నెలలో నందలూరు మండలం అరవపల్లి రైల్వే స్టేషన్ దగ్గర వినాయక స్వామి గుడిలో గేటు తాళాలు పగలగొట్టి హుండీలో 5000 అపహరించారు వరిక కురవపల్లి నందు గంగమ్మ గుడి హుండీలోని 20 వేలు దొంగిలించారు అలాగే పీలేరు టౌన్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కన అంకాలమ్మ గుడి తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని తాళిబొట్టు అపహరించారు అలాగే నందలూరు సమీపంలోని శివాలయంలో గుణితాళాలు పగలగొట్టి 4000 రూపాయలను ఒక అపహరించినట్లు పోలీసులు తెలిపారు నాలుగు ఇంటి అచ్చులు వాటి బరువు 6 కేజీలు మూడు బంగారు తాళిబొట్లు వాటి బరువు ఎనిమిది గ్రాములు 10000 నగదు ఒక పల్సర్ బైక్ 125 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు కేసును చేదించడంలో పోలీసులు కీలక పాత్రను పోషించిన హెడ్ కానిస్టేబుల్ నాయక్ సంబేపల్లి రివార్డులను ప్రకటించినట్లు డి.ఎస్.పి మహబూబ్ బాషా తెలిపారు అలాగే రాయచోటి రూరల్ సిఐ తులసిరాం సుండుపల్లి ఎస్సై రామకృష్ణారెడ్డితో పాటు పోలీసు సిబ్బందిని అభినందించారు

# గురుకుల పాఠశాలలో వ్యాసరచన పోటీలు

## ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం..




**కమలాపురం మేజర్ న్యూస్ :** విద్యార్థినిల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కమలాపురంలోని బాలికల గురుకుల పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు, ప్రతి ఒక విద్యార్థి దేశ అత్యున్నత స్థాయికి ఎదగాలని ఏకలవ్య ఫౌండేషన్ ఆకాంక్షతో ప్రతినెల60హైస్కూల్లో14మండలాల్లోఈ వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య వైద్యం వ్యవసాయం తదితర వాటికి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు, అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు తులసమ్మ, జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# రిటైర్డ్ బిఎస్ఎఫ్ జవాన్ రాజారెడ్డి మృతి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీలోని పోకనాటి వీధికి చెందిన రిటైర్డ్ బిఎస్ఎఫ్ జవాన్ కంచి రాజారెడ్డి(54) అనారోగ్యంతో సోమవారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందారు. తన విద్యార్థి దశలో 1987 వరకు ఏఐఎస్ఎఫ్ నందు చురుకైన కార్యకర్తగా పనిచేశారు. తర్వాత 1989 నుండి 2013 వరకు బిఎస్ఎఫ్ జవానుగా విధులను నిర్వహించారు. అనారోగ్య కారణం వలన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. వారం క్రితం గుండెపోటు రావడంతో బెంగళూరు ఆసుపత్రి లో చికిత్స అందిస్తుండగా అతని శరీరం వైద్యానికి సహకరించక పోవడంతో డాక్టర్లు డిశ్చార్జి చేశారు. సోమవారం రాత్రి మృతి చెందారు. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జవాన్ మరణ వార్త తెలుసుకున్న బిఎస్ఎఫ్ కలికిరి శాఖ నుండి ఎస్సై తిమ్మారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాకేష్, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి,రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ లు మంగళ వారం ఉదయం రాజారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి జీడిబిఎస్ఎఫ్ తరపున డిపార్ట్మెంట్ సంప్రదాయ పద్ధతిలో నివాళులర్పించారు. రాజారెడ్డి భార్య పిల్లలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు రాజారెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిఅతనికుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** పంచాయితీ రాజ్ 4 వ తరగతి ఉద్యోగుల సంఘంనునూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు రాజేష్ ప్రభుకుమార్తెలిపారు.మంగళవారంస్థానిక పంచాయతీరాజ్ కార్యాలయంలో 4వ తరగతి ఉద్యోగుల యూనియన్ కు సంబంధించి జిల్లా అధ్యక్షుడు రాజేష్ ప్రభు కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు,మైలవరం,పెద్దముడియంమండలాలకు సంబ ంధించి అధ్యక్షుడిగా చైతన్యరెడ్డి,అసోసియేట్అధ్యక్షుడుగాచాంద్ బాష, ఉపాధ్య క్షులు కిషోర్, కార్యదర్శి కిరణ్, సంయుక్త కార్యదర్శి రాజేష్, కోశాధికారి సనత్, కో ఆప్షన్ సభ్యులుగాలక్ష్మీదేవి,ఈసీమెంబర్లువెంకటేశులు,శ్రీధర్ లు ఎన్నుకున్నామన్నారు.

# గ్రామ అభివృద్దే జగనన్న లక్ష్యం...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని గూడుపల్లి గ్రామంలో మంగళవారం వైసిపి మండల కన్వీనర్ మాధవరెడ్డి, జడ్పిటిసి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రకు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సారథ్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఇంకా పరిష్కారం కానీ సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ ఫలాల వివరాలు ప్రతి గడపకు చేర్చాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీల, ఎంపీడీవో అశ్విని, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు శుభపరిణామం

## ఉమ్మడి తెలుగుదేశం,జనసేన నాయకుల హర్షం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంపై మదనపల్లె ఉమ్మడి తెలుగుదేశం, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మదనపల్లి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుండి మరింత ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో చంద్రబాబు నాయుడు చేపట్టే పోరును ఆపలేరని దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు.స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎందరో లబ్ధి పొంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని,అలాంటి గొప్ప బృహత్తర కార్యంలో అవినీతి జరిగిందంటూ అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి దాదాపు 50 రోజులకుపైగా కేవలం అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇబ్బం దులకు గురి చేస్తు బెయిల్ రాకుండా చేశారని ఆరోపించారు.దీనిపై హైకోర్టులో నారా చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ పేరాల వారీగా క్లుప్తంగా స్పష్టం చేసిన విషయాన్ని వెల్లడించారు.ఇందులో హైకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంప పెట్టన్నారు. అనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, దారం అనిత,టిడిపి రాజంపేట పార్లమెం టు అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ఇరు పార్టీలు కలిసి పోరాటాన్ని ముమ్మరంచేస్తామన్నారు.నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడం చాలా సంతోషకరమని,గ్రహణం వీడిన చంద్రుడిలా మళ్ళీ చంద్రబాబు నాయుడు ప్రకా శిస్తూ ప్రజల్లోకి వస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.జనసేన - టిడిపి కలసి రానున్న ఎన్నికల్లో రాక్షస పాలన నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విముక్తి కలిగించి ఉమ్మడి పార్టీల ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,దొమ్మలపాటి చాణక్య తేజ్,మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణారెడ్డి,కత్తి లక్ష్మన్న, వెంకటేష్,మోడెం సిద్దప్ప, నీలకంఠ, ఎస్.ఎం. రఫీ, బొమ్మిశెట్టి పురుషోత్తం,చల్లా నరసింహులు,కాశీ శ్రీరామ్, వేల్పుల వెంకటేష్, పసుపులేటి శ్రీనివాసులు, సుబ్ర మణ్యం రెడ్డి, మోహన, వినోద్, మేకల రెడ్డిశేఖర్, మునిరాజ, మధు,సోమశేఖర్,తాజ్ బాషా,నిస్సార్ అహ్మద్,సికిందర్,చక్కా రామ్మో హన్, పురుషోత్తం, చుక్కా విజయ్,సాకే కృష్ణమూర్తి,దుర్గా ప్రసాద్, సికిందర్,శంకర,పాకాలనాయుడు,కంచెర్ల మల్లికార్జుననాయుడు,దారంహరి,శ్రీనివాసులు తెలుగు దేశం,జనసేననాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే నవంబర్ 27 మొదలై డిసెంబర్ 5 ముగుస్తుంది

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లె మండల కేంద్రంలోని ఎంపీడీవో సభా భవనంలో సచివాలయ సిబ్బంది,సెక్రటరీలు,మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ వాలంటీర్ లకు మంగళవారం కుల గణన సర్వే (కాస్ట్ సర్వే) పై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర వీరబల్లి ఎంపీడీవో దుంపల మల్లేశ్వరి రెడ్డిలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 27న మొదలవుతుందని మండల ప్రజలు అపోహలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేకి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది తద్వారా జీవనశలిని పెంపొందించేందుకే అన్నారు గ్రామ సచివాలయ సిబ్బందితోపాటు సెక్రటరీలు, వాలంటీర్ల సహకారంతో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని మండల కన్వీనర్ గా తాసిల్దార్ మిగిలిన అధికారులు సభ్యులుగా కొనసాగుతారని సర్వేలో కాస్ట్ పరమైన సమస్యలు ఉంటే తాసిల్దార్ ను అడగాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ జడ్పిటిసి ఇస్మాయిల్ జే సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

ఎంపీపీ అనసూయ నారాయణ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లిలో జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి కార్యక్రమం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, మండల వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చరిత్రలో కని విని ఎరగని అభివృద్ధి చేశాడని అందుకే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి ఘన విజయం పొందుతారని తెలిపారు. సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఓ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కోసువారిపల్లి సచివాలయ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సారథ్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరా లను గ్రామ సభలో చదివి వినిపించారు. ఇంకా పరిష్కారం కానీ సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ ఫలాల వివరాలు ప్రతి గడపకు చేర్చాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే మెంబర్ శంకర్ రెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, కిషోర్ కుమార్ రెడ్డి, ఏపీవో అంజనప్ప, కార్యదర్శి నరసింహులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# భూ పంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం

పేదల ముఖాలలో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం జగన్ ధ్యేయం - రామాపురంలో అసైన్మెంట్ భూముల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళ వారం రామాపురం మండలానికి సంబంధించి రామాపురంలో జరిగిన అసైన్మెంట్ భూముల పట్టాల పంపిణీలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తొలివిడతగా 189 పట్టాదారులకుగాను 329.12 ఎకరాల విస్తీర్ణపు భూము లుకు పట్టాలు అందచేసి,వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 308 మంది పట్టాదారులకు 296.30 విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పేదలకు భూ పంపిణీపై చొరవ చూపలేదన్నారు. అన్ని హక్కులుతో ఇస్తున్న భూములను ఎటువంటి పరిస్థితుల్లోనూ అమ్ముకోరాదన్నారు. పట్టాలు పొందువారు అధికారులు కు గానీ, సిబ్బందికి గానీ, దళారులుకు గానీ ఏ ఒక్కరికీ లంచాలు కానీ మామూళ్ళు ఇవ్వనవసరం లేదన్నారు. నిరుపేదలకు సంక్షేమం, అభివృద్ధి,ఆశ్రయం లను కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇది పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. పేదల ముఖాలలో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. సచివాలయ,వాలంటరీ వ్యవస్థలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మారాయన్నారు. మండలం లోని ప్రతి చెరువును సాగునీరుతో నింపుతామన్నారు. దళిత వాడల్లో స్మశాన వాటికలకు స్థలాలను కూడా జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్పిటిసి మాసన వెంకట రమణ,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్‌డైరెక్టర్‌ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ నాగ భూషన్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పారకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

# పొరపాట్లు రాకుండా కుల గణన సర్వే చేపట్టండి

– అవగాహన సదస్సులో డిఎల్‌డివో లక్ష్మీపతి

నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ : నిమ్మనపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కులగణనపై క్షుణ్ణంగా సర్వే నిర్వహించి నివేదికలు సిద్ధం చేసి అందజేయాలని డి ఎల్ డి వో లక్ష్మీపతి తెలిపారు. సోమవారం నిమ్మలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో శేషగిరి రావు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు హాజరైన డిఎల్ డివో లక్ష్మీపతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షుణ్ణంగా కుల గణనన పై ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామాల్లో కుల గణన సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కులగనన సర్వే ఎలా చేయాలో అవగాహన సదస్సులో డిఎల్‌డిఓ వివరించారు. అనం తరం డి ఎల్ డి ఓ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామా లలో కులగణనపై సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీలతో క్లుప్తంగా సర్వే నిర్వహించాలని ఎక్కడ కానీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ మంజుల ఎంపీడీవో శేషగిరిరావు ఆయన శాఖ అధికారులు ఏపీఎం రజిని కుమారి ఏపీఓ రమేష్ హౌసింగ్ ఏఈ అమర్నాథ్ ఎంఈఓ నారాయణ డిటి తస్వని వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు



# జగనన్న సంక్షేమ పథకాలు విస్తృతంగా తెలపాలి

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి..



**వల్లూరు మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం కంటే జగనన్న పాలనలో ప్రజలకు మంచి జరిగిందని వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం వల్లూరు మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, మంగళ వారం మండల పరిధిలోని తోలగంగం పల్లిలో వైసిపి పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు, మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమానికి సంబంధించి కిట్లను గృహ సారథులకు అందించారు, వీటి ద్వారా ఇంటింటికి వెళ్లి జగనన్న ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను తెలుపుతూ వారికి రసీదు అందించాలన్నారు, ఏపీకి ఎందుకుజగనేకావాలంటేఅనేఆవశ్యకతను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు, ఈకార్యక్రమంలోఇంచార్జ్ఎంపీడీవోప్రసాద్, జడ్పిటిసి సభ్యులు వెంకట సుబ్బయ్య,రాష్ట్రవైసిపి జనరల్ సెక్రెటరీ ఇంది రెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ కుమార్ రెడ్డి, సర్పంచు ఎంపీటీసీ సభ్యుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## ఘనంగా పుట్టా సుధాకర్ యాదవ్ 59వ జన్మదిన వేడుకలు

టీడీపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ చేర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ 59 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దువ్వూరు సెంటర్ నందు మంగళవారం టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్ యాదవ్ 59వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు కార్యక్రమంలో టిడిపి నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి,పాపినేని రాంబాబు,అందే శ్రీనివాసులు, గంగిరెడ్డి గారి బాస్కర్ రెడ్డి, శెట్టి నాగరాజు యాదవ్, మైనార్టీ నాయకులు తాహర్ హుస్సేన్, హుస్సేన్ షా, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమనూతల ఎస్సై రవికుమార్ గ్రామసభ



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమనూతల గ్రామంలో ఎస్సై రవికుమార్ కోమనూతల గ్రామ ప్రజలకు గ్రామసభ నిర్వహించారు.ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు బంధువుగా ఉంటారు. కానీ మీరు కలసికట్టుగా ఉండాలని ఆయన అన్నారు. ఎస్సై రవికుమార్ అన్నారు. కానీ ఇంటి దగ్గర గాని చేను దగ్గర గాని తోట దగ్గర గాని సమస్యలు వచ్చినప్పుడు వాటిని మీరే పరిష్కరించుకోవాలి లేదంటే ఆ సమస్య మా దృష్టికి తెస్తే మేము మీకు పరిష్కరిస్తామని ఆయన అన్నారు లేదని ఎలాంటి గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. అలాగే దొంగతనాలకు గాని, పేకాటలకు గాని, ఘర్షణలకు పాల్పడిన ఇలాంటి వాటికి ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ గ్రామ ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ మాధవరెడ్డి, కానిస్టేబుల్ భాస్కర్, హెూంగార్డు రమణ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ మైనార్టీ నాయకుడు రాకెట్ రఫి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పుట్టిన సందర్భంగా హైదరాబాద్ లోని వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు మున్సిపాలిటీ కి చెందిన మైనార్టీ నాయకుడు రాకెట్ రఫియువమైనారిటీనాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## రాష్ట్రంలో ఖాళీలుగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలి- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్...




**బద్వేల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ కమిటీ నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం దిఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు లక్షలు పైగా నిరుద్యోగులు బిఈడి టిటిసి పూర్తి చేసి కోచింగ్ సెంటర్లో సంవత్సరాలుగా కాలం వెలగక్కుతున్నారని ఎప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఎదురుచూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిల్చిందని కనీసం ఇప్పుడైనా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అని ఎద్దేవా చేశారు ఖాళీల తో సంబంధం లేకుండా విద్యాశాఖ మంత్రి మాత్రం నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు విమర్శించారు పార్లమెంటులో చెప్పిన లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 40000 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇప్పటికే రాష్ట్రంలో 8 వేలకు పైగ ఏ కో ఉపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు1.88 లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ఇప్పుడు కేవలం 1.69 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు జనవరిలో వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అవుతున్నారని తెలిపారు రేషన లైజేషన్ పేరుతో 10000 ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసిందని తెలిపారు తెలుగు మీడియం తీసివేసి మరో 15000 ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని తెలిపారు నూతన విద్యా విధానం 20 20 పేరుతో 5000 వేల పాఠశాలలు మూసివేసిందని ఈ ప్రభుత్వానికి నిరుద్యోగ యువతీ యువకుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌విడుదలచేసి ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ పై ప్రకటన విడుదల చేయకపోతే నిరుద్యోగ యువతీ యువకులతో కలసి ఆందోళన చేపడుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు ఫయాజ్ , రమణారెడ్డి, ట్రెజరర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేదలకు భూ హక్కును కల్పించిన జగన్ ప్రభుత్వం



భూ పట్టాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** భూమి లేని నిరుపేదలకు భూహక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూపట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ తెలిపారు.మంగళవారం లక్కిరెడ్డిపల్లె లోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో జరిగిన లక్కిరెడ్డిపల్లి మండలం నకు సంబంధించి భూ పట్టాల పంపిణీలో సినీ నటుడు, దర్శకుడు,రచయిత ఆర్ నారాయణ మూర్తి, ఎంపీపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (%బ్రాూ%) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు.స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ల చరిత్రలో 30 లక్షల ఎకరాలకు పేదలకు భూములకు హక్కులను కల్పించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు.లక్కిరెడ్డిపల్లి మండలంలో అసైన్ మెంట్ పట్టాలకు సంబంధించి 249 మంది లబ్ధిదారులకు 374.11 ఎకరాలు,కుమ్మరి, మంగలి, మాదిగ తదితర ఇనాం భూములకు సంబంధించి 344 మంది లబ్ధిదారులకు 406.25 ఎకరాలను పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు.త్వరలో అసైన్మెంట్ రెగ్యులైరేషన్ ద్వారా లక్కిరెడ్డిపల్లి మండలంలోని 9 వర్తించిన గ్రామాలలో 3431 మంది లబ్ధిదారులకు 5409.34 ఎకరాలును పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.చుక్కల భూములు, అసైన్డ్ భూములు,డికెటి భూములపై అసెంబ్లీలో తాను పలుమార్లు మాట్లాడడం జరిగిందని,అవన్నీ చట్టాలరూపంలోరావడం,ఫలితాలు అందుతుం డడం సంతోషంగా ఉందన్నారు. పేదలు,బడుగు, బల హీన వర్గాల ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా ఇచ్చిన, ఇస్తున్న పట్టాలను ఏ ఒక్కరూ అమ్ముకోవద్దని కోరారు.ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులలో తనఖా పెట్టుకోవచ్చునన్నారు .రైతు బరోసా, ఇన్ పుట్ సబ్సిడీతదితరపథకాలు కూడా అందుతాయన్నారు.

**పేదలను భూస్వాములను చేస్తున్న సీఎం జగన్ : ఏ ఆర్ నారాయణ మూర్తి** పేదలను భూస్వాములను చేసేందుకుసీఎంజగన్‌కృషి చేస్తున్నారని సినీ నటుడు, నిర్మాత,దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. పులివెందుల తరహాలో రాయచోటి ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి చేస్తుండడం హర్షణీయమన్నారు.బిసిల కులగణనను జగన్ చేపట్టడం చారిత్రకమన్నారు.అనంతరం ఊరు మనదిరా పాట పాడి ప్రజలను ఆర్ నారాయణ మూర్తి ఉత్తేజపరిచారు.ఆర్.నారాయణ మూర్తిని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య తదితరులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, తహాసిల్దార్ ఉదయ శంకర్ రాజు, డిప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్న, మండలఉపాధ్యక్షుడు సమరశింహా రెడ్డి, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి,బాబు, రమణయ్య, సిద్ధక నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, జగన్మోహన్ రెడ్డి,శంకర్‌నాయుడు,ఉపసర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, సాహెబ్, జాకీర్, బాబ్జాన్,,వైఎస్సార్ సీపీ నాయకులు గజేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి,దప్పేపల్లి సిద్ధారెడ్డి, శ్రీధర్ రెడ్డి , రంగారెడ్డి,గోపాల్‌రెడ్డి,సుబ్బరాజు,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది,లబ్ధిదారులు,ప్రజలు,పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం

**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర రెండవ ఆఫీస్ అయినా పి పి కుంట నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఏపీ సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ గారు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో వినియోగదారుడు అన్ని రకాలుగా మోసపోతున్నాడు వ్యాపారస్తులు నిరంతరం మోసం చేస్తూ వాళ్ళ లాభాపేక్షనే ఆదాయంగా మార్చుకొని వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు వినియోగదారుడు మోసపోకుండా ఉండడానికి విద్యార్థి దశ నుంచే వ్యాపారం మార్కెట్ వ్యవస్థ పై అవగాహన కలిగి పెంచుకొని అతను కొన్న వస్తువుకు ఎంత వస్తున్నది వ్యాపారస్తుడు ఎంత మోసం చేస్తున్నాడు అని గ్రహించి తెలుసుకొని ముందుకు పోవాలని ఆయన తెలిపారు ఈనెల 25 నుంచి అన్ని జిల్లాలలో అన్ని ప్రాంతాల్లో స్కూళ్లు కాలేజీలు పొదుపు సంఘాలు ఆశా వర్కర్లు అధికారులను కలుపుకొని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వినియోగదారుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్ కుమార్ బసిరెడ్డి రాయలసీమ జోన్ నాయకులు వేణు రవిబాబు ప్రభాకర్ కళ్యాన్ కడప జిల్లా నాయకులు ప్రేమ్ రాష్ట్ర నలుమూలల నుంచి ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



**వేముల మేజర్ న్యూస్:** ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి పేర్కొన్నారు.వేముల మండలంలోని స్థానిక చాగలేరు గ్రామం నందు సచివాలయం పరిధిలో మంగళవారం మధ్యాహ్నం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కు వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలుచేసిందన్నారు.ఈ పథకాల ద్వారా గ్రామాల్లో 80శాతం కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. వలంటీర్లుప్రతిఇంటికి వెళ్లి ఆ కుటుంబం ప్రభుత్వం పొందిన లబ్ధిని వివరించాలని సూచించారు. అలాగే సర్వే కిట్లను వలంటీర్లకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మిదేవి, సర్పంచ్‌లు అర్జున్, చెన్నారెడ్డి, వేమ నారాయణ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,గండి పాలక వర్గం సభ్యులు రెడ్డెయ్య,సాంబుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తమకు గణితం నేర్పిన గురువుకు ఘనసన్మానం

– ఐదు దశాబ్దాల తర్వాత కలసిన పూర్వ విద్యార్థులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ చిన్ననాటి గురువైన గణిత మాష్టారు శ్రీనివాసులు నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు.ఆదివారం వారి బాల్య స్నేహితులైన పద్మావతి కోయంబత్తూరు, రాజ్యలక్ష్మి,తిరుపతి, కోమల,పద్మ,ధనలక్ష్మి రిటైర్డ్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు కలసి మా మంచి లెక్కలు మాష్టారును కలసి ఆయన ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు.మా అందరికి విద్యాబుద్ధులు నేర్పిన మా లెక్కలు మాష్టారు మా ఉన్నతికి ఆనాడు వెన్ను తట్టి ప్రోత్సాహం అందించిన పరిస్థితులను గుర్తు చేసుకున్నారు.ఎన్నో అవార్డులు అందుకోవడంతో పాటు లెక్కల మాష్టారుగా అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారని పేర్కొన్నారు. గణితాన్ని సులభ పద్ధతిలో బోధించి వారి శిష్యులను భారతదేశమంతా డాక్టర్లు, ఇంజనీర్లు, విద్యావేత్తలు,జాతీయ అవార్డు గ్రహీతలుగా తీర్చిదిద్దారన్నారు.మేమందరము 60 సంవత్సరాలకు వయసు పైబడిన శిష్యులమని,53 సంవత్సరాల తరువాత మా శ్రీనివాసులు గణిత మాష్టారును కలసి సన్మానించుకోవడం తమకెంతగానో సంతృప్తిని ఇవ్వడమే కాకుండా గురువు ఆశీస్సులు అందుకోవడం జీవితంలో మరువలేమని సంతోషాన్ని వ్యక్తం చేశారు.తాము చదుకొన్న ఉన్నత పాఠశాలలో గురువులుగా వున్న అందరు ఉపాధ్యాయులు పరమ పదించారు.ఒక్క శ్రీనివాసులు మాష్టారు మాత్రమే వున్నారు.పూర్వ విద్యార్థిని పద్మావతి మాట్లాడుతూ శ్రీనివాసులు మాష్టారును అందరుబాల్య స్నేహితులు కలసి చూసి సన్మానించుకోవడంఆనందంగాఉందని చెప్పారు.ఈ సందర్భంగామునిగోపాలకృష్ణమాట్లాడుతూ తనకు అబ్దుల్ కలామ్ లైఫ్ టైమ్ అచీవ్మెంటు జాతీయ అవార్డు రావడానికిమాగురువు అమూల్యమైన సలహాలు, సూచనలే నేటికీ స్ఫూర్తినిస్తున్నాయన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ సాధనకై ఢిల్లీలో గళం వినిపిస్తున్న వాల్మీకి నాయకులు

– జాతీయ ప్రముఖులతో వాల్మీకుల సమస్యల ప్రస్తావన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పార్లమెంటరీ డిప్యూటీ మాజీ స్పీకర్,పంజాబ్ మాజీ స్పీకర్ చరణ్ జిత్ (వాల్మీకి)నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ అధ్యక్షులు దిల్బాగ్ టంగ్ ఆధ్వర్యంలో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ కమిటీ కలిశారు.అలాగే పంజాబ్ రాష్ట్రంలోని పలువురు మాజీ క్యాబినెట్ మినిస్టర్లను,పంజాబ్ రాష్ట్రంలోని ప్రజెంట్ ఎమ్మెల్యేలను, వాల్మీకి ఎమ్మెల్యే లను కూడా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్.టి పునరుద్ధరణకోసం తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకు లకు ఎస్టి రిజర్వేషన్ లేక జరు గుతున్న అన్యాయం గురించి వారికి తెలియ జేశారు.వాల్మీకులకు విద్య, ఉపాధి లేదని చెప్పడం జరిగింది.అలాగే పార్లమెం టరీ మాజీ డిప్యూటీ స్పీకర్ చరణ్ జిత్ సింగ్ వాల్మీకి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి కూడా తీసుకెళ్తామని చెప్పారు.ఢిల్లీ పెద్దలకు కూడా ఏపీ వాల్మీకులు జరుగుతున్న అన్యాయం పట్ల గురించి వివరిస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ స్పీకరుకు శ్రీవెంకటేశ్వర స్వామిప్రసాదాలుఅందజేయడం జరిగింది. స్పీకరును మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించడంజరిగింది.ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు గంపల గంగరాజు ,జాతీయ కార్యదర్శి మక్కినేని వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ టేకుపల్లి శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు, జాతీయ ఉపాధ్యక్షులు యంగ్అండ్‌డైనమిక్‌లీడర్‌రింక్ బాయ్ (వాల్మీకి), పంజాబ్ రాష్ట్ర వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

## సేగు రెడ్డెప్పరెడ్డి సేవలకు లభించిన గౌరవం

– డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు ప్రదానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న సేగు రెడ్డెప్ప రెడ్డి సేవలకు అరుదైన గౌరవం లభించింది.ఆయన సేవలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు వరించింది.ప్రస్తుతం ప్రభు త్వ బాలికల జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తూ,ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటరుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మదనపల్లి నుండి పది కిలోమీటర్లు అడవిలోగలచీకిలబైలుకు కాలిబాట కూడా లేనటువంటి సమయంలో 1995లోనే పది ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ వై.ఎస్ మునిరత్నం పర్యవేక్షణలో విద్యార్థులతో శ్రమదానం ద్వారా రోడ్డు వేయించారు.ఎన్ఎస్ఎస్ తరపున అనేక రక్తదాన కార్యక్రమాలు,మెడికల్ క్యాంపులు నిర్వహిం చారు.మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.మహిళల అక్రమ రవాణా గురించి బాలికలలో అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులతో ప్రదర్శనలు, అవగాహన సదస్సులు నిర్వహించారు.స్వచ్ఛ హాయ్ సేవా (క్లిన్ అండ్ గ్రీన్) కార్యక్రమంలో మొక్కలను పంపిణీ చేసి వాటినినాటించారు.మాదకద్రవ్యాల అక్రమ వినియోగంపై సదస్సులు,ర్యాలీలు నిర్వహించి విద్యార్థులలో చైతన్యంతీసుకొచ్చారు.కేంద్రప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరీక్ష పే చర్చా కార్య క్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేటి యువతకు మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెడ్డెప్ప రెడ్డిని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాన్ని పంపడం జరిగింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచితీసుకున్నఈప్రపంచ పత్రం వల్ల మన జిల్లాకి జాతీయస్థాయిలో పేరు తీసుకునిరావడం జరిగింది.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థినిలకు ఆటల పోటీలు.

**కమలాపురం మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు, ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ పోటీలు జరిగాయి విద్యార్థినిలకు గ్రంథాలయ ఆవశ్యకతను తెలియజేస్తూ పుస్తక పఠనం వార్తాపత్రికలను చదవడం వల్ల దేశంలోని వింతలు విశేషాలను తెలుసుకొని విద్యార్థినిలు మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసమ్మ, స్థానిక లైబ్రరియన్ ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే నవంబర్ 27 మొదలై డిసెంబర్ 5 ముగుస్తుంది

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లె మండల కేంద్రంలోని ఎంపీడీవో సభా భవనంలో సచివాలయ సిబ్బంది,సెక్రటరీలు,మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ వాలంటీర్ లకు మంగళవారం కుల గణన సర్వే (కాస్ట్ సర్వే) పై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర వీరబల్లి ఎంపీడీవో దుంపల మల్లేశ్వరి రెడ్డిలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 27న మొదలవుతుందని మండల ప్రజలు అపోహలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేకి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది తద్వారా జీవనశలిని పెంపొందించేందుకే అన్నారు గ్రామ సచివాలయ సిబ్బందితోపాటు సెక్రటరీలు, వాలంటీర్ల సహకారంతో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని మండల కన్వీనర్ గా తాసిల్దార్ మిగిలిన అధికారులు సభ్యులుగా కొనసాగుతారని సర్వేలో కాస్ట్ పరమైన సమస్యలు ఉంటే తాసిల్దార్ ను అడగాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ జడ్పిటిసి ఇస్మాయిల్ జే సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



## నేడు కమలాపురంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ట్రాన్స్ కోఏఈచాంద్‌భాషా ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు,మున్సిపల్‌కార్యాలయంసమీపంలో ఉన్న రెండు ట్రా న్స్‌ఫార్మర్లనుస్విఫ్ట్‌చేస్తున్నామనిపనులుపూర్తయ్యేవరకువిద్యుత్ సరఫరాలో అం తరాయంకలుగుతుందనిఅన్నారు,వినియోగదారులుసహకరించాలని పేర్కొన్నారు..

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కడప నగరం ఓం శాంతి నగర్‌కుచెందినకీ.శే. గోశెట్టి తిమ్మ గారి మదన్ కుమార్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు శ్రీ చిన్న మాదన్న శ్రీమతి రమాదేవి 1,00,116రూపాయలు విరాళం ఇచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటయ్య నగర్ సచివాలయ పరిధిలో 14కోట్లతో ప్రజలకు లబ్ధి




**బద్వేల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలతోనే. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని బద్వేల్ఎమ్మెల్సీడిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ సచివాలయంలో మంగళవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మున్సిపల్ అధ్యక్షుడు సుందరం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఎమ్మెల్సీ డిసీ గోవిందరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు... ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు.. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ సచివాలయం పరిధిలోని 14కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 9 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 5 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై బురద జల్లాలని చూస్తుందని, ప్రజలు ఇదంతా గమనిస్తున్నారన్నారు... తొలిత ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి... అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, ఏసియన్ న్యూస్ అధినేత రాగి మాను ప్రతాప్ కుమార్, జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు కౌన్సిలర్ రాగి మాను రవితేజ, ముఖ్య నేతలు కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# 18వ రోజు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ : మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** టిడిపి తోనే ఆంధ్రప్రదేష్ భవిశ్యత్తుకు గ్యారంటీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. బాబుష్యూరిటీ- భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 18వ రోజు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని మోడంపల్లెలో ఇంటింటికి తిరగుతూ అధికారంలోకి వస్తే తెలుగుదేశం పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థికస్వావలంబనకుమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుమహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డనిధికింద నెలకు రూ. 1500 అందచేసామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదు వుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామ న్నారు. అదే విధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉ చితంగా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్లోని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకుయువగళంనిధి కింద నెలకు రూ.3 వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి చంద్ర బాబును గెలిపించాలని కోరారు.యువనా యకులు నంద్యాల కొండారెడ్డి, తేదేపా పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, పల్లా శంకర్ నారాయణ, చౌడయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలల గ్రాంటు వెంటనే విడుదల చేయాలి: ఏపీటీఎఫ్ వర్కర్ల డిమాండ్



**కలసపాడు మేజర్ న్యూస్:** మండలంలోని పాఠశాలలుశాలలో నిర్వహణ కోసం ప్రభుత్వము మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ 257 కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కలసపాడు ఎం ఆర్సి కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ 257 మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాత పిఆర్సి ఇవ్వాలని డి ఏ లు పాఠశాలవర్కర్లజీతాలుపాత డీఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు నిర్వహణ ఖర్చులన్నీ హెడ్మాస్టర్లే భరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల మెయింటినెన్స్ ఖర్చులు వెంటనే విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన పాఠశాల వర్కర్లు ఏపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాలల లో నిర్వహణ కోసం ప్రభుత్వము మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ 257 కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కలసపాడు ఎం ఆర్సి కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ 257 మండలకమిటీఅధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాత పిఆర్సి ఇవ్వాలని డి ఏ లు పాఠశాలవర్కర్లజీతాలు, పాత డీఏలకు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు నిర్వహణ ఖర్చులన్నీ హెడ్మాస్టర్లే భరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల మెయింటినెన్స్ ఖర్చుల కు రావలసిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాల ఓబయ్య ప్రభాకర్ కిరణ్ కుమార్ బాలజోజి మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన పాఠశాల వర్కర్లు ఏపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా ఆర్పి పై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదు

## పొదుపు సంఘాల మహిళల ఆగ్రహం..



**కడప మేజర్ న్యూస్ :** మాకు అండగా,తోడుగా ఉంటూ మాకుటుంభాలు అభివృద్ధి కి నిరంతరం పాటుపడుతున్న ఆర్పీ బోనం రాజేశ్వరి పై తప్పుడు ఆరోపణలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని మదర్ తెరిసా ఎస్ఎల్ఎఫ్ సంఘం మహిళలు అన్నారు. మంగళవారం కడప నగరం అశోక్ నగర్ లో మీడియా తో వారు మాట్లాడుతూ కేవలం మా ఆర్ పి రాజేశ్వరి భర్త పార్టీ మారడం తో కక్ష సాధింపు చర్యలు భాగంగా డ్వాక్రా సంఘాల డబ్బు 70 లక్షలు స్వాహా చేశారని ఇలాంటి తప్పుడు ఆరోపణ చేయడం సరికాదు అన్నారు. గత 20 సంవత్సరాలుగా 40 డ్వాక్రా సంఘాల వారికి దాదాపు లక్షలు, లక్షలు రుణాలు ఇప్పించి వారికి వారి కుటుంబాల అభివృద్ధికి తోడ్పడుతున్న వారిపై ఇలాంటి దృష్ ప్రచారం చేయడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు.ఒకవేళ అలాంటి అవినీతికి పాల్పడి ఉంటే ముందుగా మాకే తెలుస్తుందన్నారు. మా గ్రూపులో మూడు నెలలకు ఒకసారి ఆడిట్ జరుగుతుందని అలాంటి ఆర్పి పై నిందలు మోపడం కాదు అన్నారు. రాజకీయ కక్షితో తొలగించే పరిస్థితి వస్తే మేమంతా పొదుపు సంఘాల మహిళలం వారికి అండగా నిలు స్తామన్నారు. 40 పొదుపు సంఘాల మహిళలు మెప్మా అధికారుల తీరుకు నిరసన తెలిపారు. అనంతరం పొదుపు సంఘం లో ఉన్న బాలమ్మ, సువార్తమ్మ లు మాట్లాడుతూ ఆర్పిలు రాజీ, శిలాసు లు కలిసి మాకు చక్కగా పొదుపు కట్టిస్తూ, అప్పులు కట్టించి,లోన్లు ఇప్పిస్తూ మాకుటుంభాలకు అభివృద్ధి చేస్తుంటే వారిపై రాజకీయ నాయకులు 70 లక్షలు స్వాహా చేశారని తప్పుడు ఆరోపణలు సృష్టించి అవమాన పాలు చేస్తున్నారన్నారన్నారు.వారు ఎక్కడ అక్రమాలకు పాల్పడ్డారో ఆధారాలతో నిరూపిస్తె మేమే నిలదీస్తామని తెలిపారు.మాకు అన్యాయం జరిగిందని చెప్పాలి కానీ,ఎవరో చెబితే ఎలా నమ్ముతారని ప్రశ్నల వర్షం కురిపించారు. వారిని తొలగిస్తే మేము తీసుకున్న రుణాలను ఒక్క రూపాయికూడాచెల్లించమని ముక్తకంఠపు తెలిపారు. అలాంటి వారిని జైలుకు పంపించాల్సి వస్తే మేముకూడా జైలుకు వస్తామని హెచ్చరిం చారు. ఇంకొకసారిఇలాంటిఅసత్య ఆరోపణలు చేస్తే మేమంతాసహించమనిహెచ్చరించారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండ్లిమర్రి గ్రామంలో ఘనంగాసరస్వతి పూజ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం పెండ్లి మరి గ్రామంలో సరస్వతి పూజను కోలాట వేసే మహిళలకు ఏర్పాటు చేసినట్లు కోలాట గురువు ముండ్లపాటి. ప్రసాద్ రావు తెలిపారు. బుధవారం 9 గంటల నుండి పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సరస్వతి పుత్రులు, శ్రీ హంస అవార్డు గ్రహీత, ఎస్ భజన పుల్లయ్య, మరియు భజన గురువు, నాయన పల్లి ఓబులేసు, మరియు సిరిగిరి పల్లె, నారాయణరెడ్డి, మఠం గురయ్యా, గురువు బాల గురయ్య, ల సమక్షంలో కోలాట బృంద భక్తులు ఒక్క ప్రొద్దు కార్యక్రమాన్ని విరమింప చేసుకుంటారు. అనంతరం శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం వద్ద అరగంట సేపు కోలాటం ఉంటుంది. ఈ కార్యక్రమానికి వీక్షించుటకు, ఎంపీడీవో మహబూబ్, జడ్పిటిసి అంకన గురువు రెడ్డి, ఎంపీపీ నారాయణ, మాజీ ఎంపీపీ సుధా, రామకృష్ణారెడ్డి, మండలవైసీపీపార్టీఅధ్యక్షుడు సగిలి సుదర్శన్, జెసిఎస్ మండల కన్వీనర్ చిత్తరాజశేఖర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పలువురు గ్రామ కమిటీ పెద్దలు, సర్పంచ్ రాజకీయ ప్రముఖులు పాల్గొంటున్నారు.

# అయ్యప్పమాలధారులకు నిత్యాన్నదానం

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి మాలధారులకు నామాల గుట్ట అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి దేవస్థానం ట్రస్ట్ అధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప స్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు గంగరాజు వెంకటేష్, గంగాధర్, సుధీర్ నాగేంద్ర లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం మొదలుకొని శబరిమల అయ్యప్ప జ్యోతి వరకు ప్రతిరోజు మధ్యాహ్నం భిక్ష మరియు రాత్రి పూట పూజా కార్యక్రమం భిక్ష ఏర్పాట్లు చేయనున్నట్లు వారు తెలిపారు అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి అన్నాదాతలు ఎవరైనా భాగస్వాములు కావా లనుకుంటే అవకాశం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గురుస్వామి వెంకటేష్,గంగి రెడ్డి,నరసింహ రాజు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఐటిఐ ఫీడర్ మరమ్మతుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# కుక్క తెచ్చిన అనర్థం తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్‌మేజర్‌న్యూస్ :** కుక్క తెచ్చిన అనర్థానికి బైకు అదుపుతప్పి పడి తండ్రి కుమారుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం సాయంత్రంమదనపల్లి మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. కుక్క అడ్డురావడంతో బైకు అదుపుతప్పి తండ్రి, కుమారుడు తీవ్రంగా గాయపడిన ఘటన మదనపల్లెలో మంగళవారం జరిగింది. పెద్దపంజాణి మండలం రాయలపేట తూర్పుపల్లికి చెందిన వెంకటాచలపతి, తన కుమారుడు రాజేష్‌తో కలిసి మదనపల్లెలో టైల్స్ కొనుగోలు చేశారు. అనంతరం స్వగ్రామానికి బైకులో బయలుదేరారు. మార్గమధ్యలో మదనపల్లె మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద కుక్క అడ్డొచ్చి కిందపడ్డారు. వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలి

- 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేటట్టు చూడాలి

- ఓటరు జాబితాకు సంబంధించిన ఫామ్స్ పెండింగ్ లేకుండా చూడాలి – జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఓటర్ జాబితా సవరణపై తహసిల్దార్ లు బిఎల్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎటువంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలన్నారు. తప్పులు లేని ఓటర్ జాబితా రూపొందించడం వల్ల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి బిఎల్ వోలు ఒకటికి రెండుసార్లు ఓటర్ లిస్టు వెరిఫై చేసి తప్పులు లేని ఓటర్ లిస్ట్ రూపకల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించిన కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డుప్లికెట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్–7, ఫారమ్–8 ల పెండిన్సిలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి,రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల వంటి అంశాలపై తీసుకోవలసిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఇందులో ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18–19 వయస్సులో ఉన్న వారి జాబితాను తయారీకి ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అధికా రులకు సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాలలో వారానికి రెండు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓట రుగా నమోదు అయ్యేందుకు చర్యలు చేపట్టాల న్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వహించాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ఫర్మన్అహ్మద్ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట సమస్యలపై వంటావార్పు నిర్వహించిన మున్సిపల్ కార్మికులు



**కడప సిటీ మేజర్న్యూస్ :** మున్సిపల్ కార్మికులు దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర కార్యదర్శి సుంకర రవి ఆధ్వర్యంలో మంగళవారం కడప కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందారని ఆయన తెలిపారు అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల అందరిని శాశ్వత ఉద్యోగాలుగా గుర్తిస్తామని మాట ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం నేడు ఆచరణలో విఫలం చెందారని ఆయన తెలిపారు కడప నగరంలో మున్సిపల్ కార్మికులు వేధింపులకు గురవుతున్నారని సచివాలయ సిబ్బంది కార్పొరేషన్ అధికారులతో నిత్యం వేధింపులకు గురవుతున్నారని ఆయన తెలిపారు మున్సిపల్ కార్మికుల సమస్యలను రానున్న కాలంలో పరిష్కరించకపోతే జగన్ బటన్ నొప్పులు ప్రభుత్వానికి ఏప్రిల్ లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మున్సిపల్ కార్మికుల సత్తా చూపిస్తామని ఆయన తెలిపారు అనంతరం మున్సిపల్ కార్మికులు అక్కడే వంట చేసుకుని సామూహిక భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులురెడ్డి తో పాటు జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు .వినయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని కొన్ని ప్రవేట్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల గూర్చి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రోజుకొక్క జీ.ఓ తీసుకొని వస్తు విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడ అమలు చేయకున్న రాష్ట్రంలో మాత్రం శరవేగంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే జీఓ నెంబర్ 117 తీసుకొని వచ్చి గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రాథమిక పాఠశాలలో 3,4,5 చదివే విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుందన్నారు. దీని ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు అందరూ



కాలేజీలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జీఓ నెంబర్ 77 తో పీజీ చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో రీయింబర్స్ మెంట్ ఆపేసి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. పెండింగులో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఇప్పటికే అనేక విధాలుగా ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా పోలీసులతో అక్రమ అరెస్ట్ లు చేయించి ఉద్యమాలను అనాచాలని చూసిందని వారు తెలిపారు. అంతేకాక సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా కొంత మంది హాస్టల్ విద్యార్థి, విద్యార్థినిలతో వారి సమస్యలు ఉంటే తెలపాలని కోరగా కొంతమంది కళాశాల విద్యార్థినిలు పట్టణంలోని స్థానిక నాగుల కట్ట ఎస్సి కళాశాల హాస్టల్ లో భోజనం మెనూ అసలు పాటించడం లేదని ఎప్పుడు ఒకే రకం భోజనం పెడుతున్నారని ఇది తినలేక కాలేజ్ వెళ్ళి టిఫిన్ చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం, రాత్రి సమయంలో కూడా మెనూ పాటించకుండా ఏ కూరగాయలు ఉంటే వాటితోనే వండి పెడుతున్నారని తెలిపారు. కావున ఈ హాస్టల్ విషయమై గతంలో ఎ.యస్ .డబ్ల్యూ చర్యలు తీసుకుంటామని తెలిపారని కాకపోతే ఇప్పటివరకు కూడా చర్యలు తీసుకోలేదని అర్ధమవుతుందని కావున ఏ.ఎస్. డబ్ల్యూఓ విద్యార్థినీలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐనాయకులుఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులురఘురాముడు హుస్సేన్ మియా, ఇమామ్, రాజేష్ ,నాయక్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్థీవ దేహానికి నివాళులర్పించిన కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన సీఎం సలహాదారుడు రక్కాసిధనుంజయరెడ్డిమామచల్లారామకృష్ణారెడ్డి పార్థివదేహానికి మంగళవారం మధ్యాహ్నం వారి స్వగృహం నందు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రగాఢసానుభూతినితెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయికిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సర్క్యూట్ తో కాలిన కాటన్ ఘట్టాలు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని కాపువీధి తాజ్ రెస్టారెంట్ సమీపంలో ఇంటిలో నిల్వ ఉన్న కాటన్ ఘట్టాలు( దూది ఘట్టాలు) విద్యుత్ సర్క్యూట్ తో కాలి మంటలు రావడంతో పోరుమామిళ్లలోని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. అనంతరం ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు . కాటన్ ఘట్టాల విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటాయని అవి పూర్తిస్థాయిలో కాలిపోయి నష్టం జరిగిందని యజమాని దగ్గు మహమ్మద్రఫీఆవేదనవ్యక్తంచేశాడు. జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని రఫీ తెలిపారు కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రభుత్వ భూములు కాపాడుకోలేని రెవిన్యూ అధికారినివెంటనే సస్పెండ్ చేయాలి

### టి ఎల్ వెంకటేష్

**కె.వి పల్లి మేజర్న్యూస్ :** కె.వి పల్లి మండలంలో ప్రభుత్వ భూమిని ప్రైవేటు పరం చేస్తున్న పట్టించుకోని కె.వి పల్లి మండల తహసిల్దార్ ని సస్పెండ్ చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు .మండలంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి కొండ భూమి, చెరువు భూమి, సంబంధించిన భూములు ప్రైవేట్ వ్యక్తులు ప్లాట్లు వేస్తూ అమ్మకుం టున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల మీద ఉంటుందని తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తహసిల్దార్ని వెంటనే సస్పెండ్ చేయాలని టి యల్ వెంకటేష్ డిమాండ్ చేశారు

# బైకు చక్రాల్లో చీర చుట్టేసి పడి మహిళకు తీవ్ర గాయాలు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** బైకు వెనక చక్రంలో చీర చుట్టేసి కింద పడడంతో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ములకల చెరువు మండలంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఘటనపై పోలీసులు బాధితురాలు కుటుంబీకుల కథనం ఇలా ఉంది. మండలంలోని నాయునివారిపల్లి పంచాయతీ ఒడ్డిపల్లికి చెందిన శ్రీరాములు భార్య అలివేలు (50) కొడుకు రాజు వెంట సొంత పనిమీద బైకులో మొలకలచెరువుకు బయలుదేరింది. స్కూటర్ మార్గమధ్యంలోని న్యాయునివారి పల్లె వద్దకు వెళ్ళగానే బైకు వెనక చక్రంలో చీర చుట్టేసి ప్రమాదవశాత్తు కిందపడి అలివేలు తీవ్రంగా గాయపడింది. బాధితురాలని కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రిఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ములకలచెరువు పోలీసులు తెలిపారు.

# భుజంగేశ్వర దేవాలయంలో ఆకాశదీపం ఆవిష్కరణ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో భుజంగేశ్వర దేవాలయం నందు ఆకాశదీపం కార్యక్రమాన్ని మంగళవారం ఆలయ చైర్మన్ పోకల సుబ్బరాయుడు, అర్చకులు ఆవిష్కరించారు. ముఖ్యంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో భక్తుల మధ్య ఆకాశదీపం కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అనంతరం భుజంగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్తీక మాసం లో నలు మూలలు నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా పూజలు చేసుకునే విధంగా అన్ని వసతులు కల్పిస్తున్నామని ఆలయ చైర్మన్ పోకల సుబ్బరాయుడు తెలియజేశారు.

# గౌరిదేవి మహోత్సవానికి ఆహ్వానం

**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి కార్తిక మహోత్సవానికి మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డిని ఆహ్వానించారు. మంగళవారం బలిజ సంఘం సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, మహోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు ఎద్దుల రామచంద్ర, సభ్యులు చెన్నకేశవ, రవి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే..



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** సంక్షేమం, అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు 2వ సచివాలయం లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అవార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది క్లుప్తంగా వివరించి అక్కడే ఏర్పాటుచేసిన వైయస్ఆర్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 2 వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి, హౌసింగ్ సొసైటీ బ్యాంకు చైర్మన్ ద్వార్సల భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, అధ్యక్షురాలు కోనేటి సునంద, 2 వార్డు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గురునాథరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ అధికారులు, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

# నేడు ఓబులవారిపల్లెలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో స్థానిక అభివృద్ధి అధికారి కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఆధ్వర్యంలో 22వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, మండల అభివృద్ధి అధికారి విజయారావు తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .మండల పరిధిలో కానీ సమస్యలను జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నేరుగా కలెక్టర్ కు తెలుపుకోవాలని ఆయన సమస్యలు పిర్యాదు రూపంలోనే కాకుండా స్వయంగా విన్న వించు కోవచ్చునని మండలంలోని ప్రజలకు సూచించారు.

# ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి



**వేముల మేజర్ న్యూస్ :** ప్రతి ఒకరు కనీసం ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,కడప జిల్లా గ్రంధాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కార్తీక మాసం వనమహోస్తవం లో భాగం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి ప్రిన్సిపల్ రామ సుబ్బయ్య, శ్రీనివాసులు,సుబ్బారాయుడు,బాలయ్య, రవి విద్యార్థులు ఉన్నారు.

# ఆగి ఉన్న టిప్పర్ ను ఢీకొన్న కారు : ఇద్దరికి తీవ్ర గాయాలు

**రామాపురం, మేజర్న్యూస్:** మండలంలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలో నీలకంఠరావుపేట క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం సాయంత్రం ఆగి ఉన్న టిప్పర్



కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. గాయపడిన వారు వీరబల్లికు చెందిన జాఫర్, మస్తాన్ లు గా గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# అపరిశుభ్రతకు నిలయం

**-చిట్వేల్ ప్రభుత్వ వైద్య సిబ్బంది క్వార్టర్స్ ముందు భాగం**



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరలో ఆరోగ్య సిబ్బంది ఉండడానికి ఏర్పాటుచేసిన కోటర్స్ ముందు భాగాన అనేక రకాల పేపర్లు గ్లాసులు చెత్త వేయడం వల్ల పరిసర ప్రాంత మంతా అపరిశుభ్రతకు లోనై ఉండడం సాక్షాత్తు పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కల్పించే హాస్పిటల్ దగ్గరలో ఎలా ఉండడం నిజంగా పరిశుభ్రత పైన వీరికి ఎంత అవగాహన ఉందో అర్థం చేసుకోవచ్చు ఒక దగ్గర నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు బ్యాక్టీరియాలో అభివృద్ధి చెందుతాయి ఒక ప్రాంతమంతా చెత్తతో కూడుకుని ఉండటం వల్ల కూడా అవి చాలావరకు ప్రజా ఆరోగ్యానికి హాని చేస్తాయి కాబట్టి హాస్పిటల్ కోటర్స్ ముందు బాగాన ఉన్న అపరిశుభ్రత ను వెంటనే తొలగించి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు స్థానిక పంచాయతీ సిబ్బంది ఇలాంటి ప్రదేశాలలో చెత్త నిలువ ఉండకుండా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు అటు పంచాయతీ సిబ్బంది ఇటు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ ఆ ప్రాంతమంతా దుర్గంధంతో కూడిన వాసన వస్తుంటే ఆ ప్రాంత ప్రజలు అప్పుడప్పుడు వాటిని శుభ్రపరచు ఉంటున్నారు ఆ ప్రాంత ప్రజలు ఈ ప్రాంతాన్ని పరిశుభ్రం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు .

# అన్ని మండలాల ప్రాంతాలకు కరువు ప్రకటించాలి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, రైతుల సహాయం కోసం పశుగ్రాసం అందించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమవారం దాదాపు 150 మంది రైతులతో కలిసి కలెక్టర్ ను నీరందించి నందుకు సన్మానం చేశారని, ఆయన, ఆయన పార్టీ హయాంలోనే మైలవరం కాలువలు త్రవ్వించి, నీరు విడుదల చేయించినట్లు గా, జిల్లాలో కరవు లేదనేలా సీఎం జగన్ చెప్పిన విధంగా కరువు లేదని నమ్మేలా ఎమ్మెల్యే వ్యవహరించడం సరికాదన్నారు. తాను గత 2 నెలలుగా మైలవరం ఇంజనీర్లతో మాట్లాడి నీరు విడుదల చేయిస్తే ఎమ్మెల్యే మాత్రం తానే ఇదంతా చేసినట్లు మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. సీఎం జగన్ ను కలిసి కరవు మండలాలను ప్రకటించే ధైర్యం వుందా అని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీ కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, మాజీ శివాలయం పాలక మండలి ఛైర్మన్ పల్లా శంకరనారాయణ, నాయకులు వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

# 25వ రోజుకు చేరిన ఇంటింటికి జనసేన - టిడిపి కార్యక్రమం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అరాచక వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా చేపట్టిన ఇంటింటికి జనసేన – టిడిపి కార్యక్రమం 25వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా 25 రోజైన మంగళవారం మదనపల్లి పట్టణం,సరస్వతి నగర్ కాలనీలో ఈ ప్రచార కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉధృతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వైకాపా అనుసరిస్తున్న విధానాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సంక్షేమ పథకాల పేరిట ప్రజలను నిలువ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే ప్రజల విశ్వాసం కోల్పోయిన వైఎస్ఆర్సిపి నాయకులు ప్రతిపక్ష టీడీపీ,జనసేన నాయకులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి – జనసేన కూటమి అఖండ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత,తులసి శ్రీనివాసులు మరియు కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన్,పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి వినోద్ కుమార్,జనసేన పార్టీ నాయకులు బీసీ సంఘం అధ్యక్షులు వెంకటేష్,నాగరాజు,కేశవ రాజు,సుబ్రహ్మణ్యం,రమేష్ ,నాగ,తెలుగుదేశం పార్టీ తరఫున చెన్నకేశవ,వెంకటేష్ ,సుబ్బు,ఈశ్వర,సూరి,పెద్ద ఎత్తున వీర మహిళలు,జనసైనికులు,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంగళగిరిలో జాతీయ టీడీపీ కార్యాలయంలో

# ముస్లిం మైనారిటీ విస్తృతస్థాయి సమావేశం

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని ముస్లిం మైనారిటీలు 20,000 నుండి లక్ష వరకు ఉన్న నియోజకవర్గాలు ఎంపిక చేసి ముస్లిం నాయకులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని నిర్ణయం, ఆ నియోజకవర్గాల ముస్లిం మైనారిటీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు నడిచే విధంగా ప్రయత్నం చేయాలని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మండలి చైర్మన్ షరీఫ్, మాజీ హజ్ కమిటీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు



నజీర్ అహ్మద్, గుంటూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నసిర్ అహ్మద్, విజయవాడ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తక్ అహ్మద్, కదిరి మాజీ శాసనసభ సభ్యులు అక్తర్ చాంద్ బాషా, మైనారిటీ నాయకులు పాల్గొని చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని అందరూ కష్టపడి పని చేయాలని తీర్మానించామని తెలిపారు.

# ఘనంగా పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మునిసిపాలిటీ 12వ వార్డు ఇంఛార్జి షేక్. అక్బర్ ఆధ్వర్యంలో మైదుకూరు మునిసిపాలిటీ 12వ వార్డులో మైదుకూరు తెదేపా ఇంచార్జ్ మరియు మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి 59వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మునిసిపాలిటీ 12వ వార్డుతెదేపా నాయకులుఅనంతరం చిన్న పిల్లలతో కలిసి కెక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యస్. ఎన్.ఆర్ నాయబ్, అన్వర్ , హస్సన్, ఐటిడిపి ఛాంపియన్ చాంద్ బాష మహబూబ్ బాషా,గౌస్,సత్తార్ జహీర్, ఫిరోజ్,నిజాం,సద్దాం కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి కదిరి రోడ్డు లోని టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. మంగళవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మదనపల్లి అనపగుట్టకు చెందిన వెంకటరమణ కుమారుడు జి జగదీష్ (40) స్థానిక బెంగళూరు రోడ్డులోని నక్కల దీన్నే తండాలో బాడిగ ఇంట్లో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. భార్య రేవతి తన ఇద్దరు పిల్లల్ని పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ట్రాక్టర్ లోడు లకు డబ్బు కలెక్షన్ చేయడానికి స్థానిక కదిరి రోడ్డు లోని టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ వద్దకు వెళుతూ రెడ్డీస్ కాలనీకి రోడ్డు దాటే క్రమంలో గుర్తుతెలియని ఆటో ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో జగదీష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రోడ్డు ప్రమాదం వార్త తెలియగానే స్థానిక వన్ టౌన్ పోలీసులు ఘటనస్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచినామా అనంతరం, పోస్ట్ మార్టం కోసం జిల్లా ఆస్పత్రి లోని మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

